Regd : No II. 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు: 7 నయాపైసలు

200256

# ఆంధ్రజనత

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

ఆంధ్రజనత
చందా వివరాలు
సంవత్సరం రూ. 27-00
6 నెలలు రూ. 14-00
3 నెలలు రూ. 7-00
మూడు నెలలకు తక్కువ చందా స్వీకరించబడదు
వివరాలకు:
మేనేజర్,
ఆంధ్ర జనత
గాంధీ భవనం, హైదరాబాదు.

సరిక్రొత్త రకాలలో
వులెన్
స్వెట్టర్లు, మఫ్లర్లు
అల్లిక వూలు
మా వద్ద దొరుకును
అక్బర్ బ్రదర్స్
ఆబిద్‌రోడ్, హైదరాబాద్, ఫోన్ : 5218
(Khan & Sons)

సంపుటి 5 హైదరాబాద్, సోమవారం 24-8-1959 సంచిక 61

# ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ తిరుగుబాటుదార్ల చర్యలకు అసమ్మతి

## పార్లమెంటరీ సాంప్రదాయాలకు పూర్తిగా విరుద్ధం అని వర్కింగ్ కమిటీ విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ముఖ్యమంత్రిపై తమ కెవరికీ విశ్వాసం లేదని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోని తిరుగుబాటు దార్లు లోగడ రాష్ట్ర అసెంబ్లీలో ఒక ప్రకటన చేయటాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు తీవ్రంగా విమర్శించి అటువంటి చర్యపట్ల అసమ్మతి ప్రకటించినది.

దీనికి సంబంధించి వర్కింగ్ కమిటీ ఒక తీర్మానంలో "తిరుగుబాటు దార్ల చర్య పార్లమెంటరీ విధానాలకు, సాంప్రదాయాలకు విరుద్ధంగా ఉన్నదని" పేర్కొన్నది.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించవర్కింగ్ కమిటీకి రిపోర్టు అందజేయాలని కూడా ఆ తీర్మానంలో కోరబడినది.

పార్లమెంటరీ బోర్డు రిపోర్టు వర్కింగ్ కమిటీ వచ్చే సమావేశం నాటికి (సెప్టెంబరు 5, 6 తేదీల్లో) అందజేయ బడవచ్చునని భావిస్తున్నారు.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్‌లో గత యేడాదినుంచి సాగుతున్న ఈ సంఘర్షణ మొన్న అసెంబ్లీలో ఆగస్టు 7వ తేదీన 98 మంది తిరుగుబాటుదార్లు కలిసి ముఖ్యమంత్రి అవిశ్వాసాన్ని వెల్లడిస్తూ ఒక ప్రకటనచేయటంతో పరాకాష్ఠనందుకున్నది. దానికి తోడు తిరుగుబాటుదార్ల నాయకులైన ఆచార్య జుగల్ కిశోర్, మంగళ ప్రసాద్ గార్లపై ముఖ్యమంత్రి నోటీసులు జారీచేయటంతో పరిస్థితి మరింతకి విషమించినది. తిరుగుబాటుదార్ల నాయకులు తమ సమాధానంలో ఆగస్టు 7 వ తేదీన చేసిన ప్రకటనను అసెంబ్లీలో సమర్థనీయమైనదేనని పేర్కొన్నారు. దానితో అగ్రనాయకులు సాగిస్తున్న తెరవెనుక రాజీ ప్రయత్నాన్ని దెబ్బతీశారు.

### వాహనాన్ని ఆపి రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రం

#### రాజ్‌భవన్ వద్ద సంఘటన

హైదరాబాద్, ఆగస్టు 23

అడ్వకేట్ ఖాదర్ అనే 30 సంవత్సరాల యువకుడు నేడు పాలమూరు జిల్లాలో చాలా నమ్రతగా రాజ్‌భవన్‌లో ప్రవేశించి (గేటువద్ద ఉన్న కాపలాదారుల్ని తప్పించుకొని) అద్దాలు కారులో బైటికి రాబోతున్న రాష్ట్రపతికి ఒక విజ్ఞాపన పత్రం సమర్పించాడు.

కారును వెంటనే ఆపివేసి విజ్ఞాపన పత్రాన్ని ఒక అధికారి స్వీకరించాడు.

కాందిశీకుల వ్యవహారాలనుచూసే ప్రభుత్వ శాఖ వారితో ఖాదర్‌కు గత పదేళ్ళుగా ఒక విషయంపై పేచీ సాగుతున్నదట. దాని సంగతి ఎప్పటికీ తేలకపోవటంతో రాష్ట్రపతికి ఆ విషయాన్ని గూర్చి స్వయంగా తెలియజేసుకోవటానికిగాను ఆ విజ్ఞాపన పత్రాన్ని సమర్పించినట్టు అతడు అన్నాడు. రాజ్‌భవన్‌లో విందుముగించుకొని రాష్ట్రపతి బైటికి వెళుతుండగా ఈ సంఘటన జరిగినది.

ఖాదర్‌ను పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు.

### సంవత్సరాంతం లోగా భూసంస్కరణలు అమలు

#### కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రుల హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 22

నాగపూర్ తీర్మానాలలో ఆశించినట్టు వర్తమాన సంవత్సరాంతంలోగా భూసంస్కరణలకు సంబంధించిన శాసన కార్యక్రమాన్ని పూర్తి చేయగలమని రాష్ట్రాల ముఖ్య మంత్రులు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

ప్రత్యేక ఆహ్వానితులు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సందర్భంలో ముఖ్య మంత్రులు పై విధంగా హామీ ఇచ్చారు.

భూదానాల సత్ఫల పరిమితి, సహకారం, భూసంస్కరణల శాసనకార్యక్రమం మొదలైన విషయాలపై తమ రాష్ట్రాలలో జరిగిన అభివృద్ధిని ముఖ్య మంత్రులు సమీక్షించారు.

మూడవ పంచవర్ష ప్రణాళికపై ఎ. ఐ. సి. సి. సబ్ కమిటీ సమర్పించిన నివేదికను రేపటి సమావేశంలో వర్కింగ్ కమిటీ చర్చిస్తుంది. ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలు కూడా రేపటి సమావేశంలో చర్చకు రాగల అవకాశం ఉన్నది.

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల నుంచి వచ్చిన నివేదికల ప్రాతిపదికపై రాష్ట్రాలలో పార్టీ సమస్యలను గూర్చి వర్కింగ్ కమిటీ నేడు కొంత చర్చ జరిపినది.

జీతాలు తీసుకొని పనిచేసే కార్యకర్తలు లేని కొరతను గూర్చి అనేక ప్రదేశ్ సంఘాల నివేదికలలో వివరించినట్టు తెలుస్తున్నది.

జీతాలు తీసుకొంటున్న కార్యకర్తలు మరీ కొద్దిమంది కావటంవల్ల కాంగ్రెస్ సంస్థ విస్తరణ దెబ్బతగులుతున్నదని ప్రదేశ్ సంఘాలు నివేదికలలో తెలియజేసాయి.

ఉచితంగా పనిచేసే కార్యకర్తలు పెక్కుమందిని నియమించటం దుర్లభమనే అభిప్రాయాన్ని పి. సి. సి. లు వెల్లడించినట్టు కూడా తెలిసినది.

పార్టీలలో ముఠాలు ప్రబలి డొంగ సభ్యత్వాలు అధికమవుతున్నట్టు కొన్ని ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు తెలియజేశాయి.

### లీగ్ సమావేశంలో ఇరాక్ పాల్గొనదట

బాగ్దాద్, ఆగస్టు 23

కాసా బ్లాంకాలో వచ్చే సెప్టెంబర్ 1వ తేదీన ప్రారంభం కానున్న అరబ్ లీగ్ కౌన్సిల్ సమావేశంలో ఇరాక్ పాల్గొనదని ఇక్కడ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించారు.

ఇరాక్ సమావేశంలో పాల్గొనకూడదని లోగడనే నిర్ణయించ బడినదనీ, వెనుకటి విధానంలో ప్రస్తుతం మార్పేమీ లేదనీ పై ప్రతినిధి తెలియజేసారు.

జూన్ నెలలో ఇరాక్ పంపిన అహ్వానాన్ని లీగ్ ప్రధాన కార్యదర్శి బుట్టదాఖలు చేసి, బైటలో మొరాక్కో పంపిన అహ్వానాన్ని ఆయన అంగీకరించాడని పై అధికారి అన్నారు.

### ఇండోనీషియాలో డచ్ బ్యాంక్ జాతీయకరణ

జకార్తా, ఆగస్టు 23

డచ్ నేషనల్ కమర్షియల్ బ్యాంకును ఇండోనీషియా ప్రభుత్వం జాతీయం చేసినది.

ఇండోనీషియాలో ఈ బ్యాంకు శాఖలు పన్నెండు ఉన్నాయి.

### కటకటా నేటి పట్ట భద్రుడు!

హైదరాబాద్, ఆగస్టు 23

[illegible] ఎంత? [illegible] రాష్ట్ర [illegible] మంత్రి శ్రీ ఎన్. టి. సి. [illegible] రామారావుగారు [illegible] ఉస్మానియా [illegible] విద్యార్థుల సంఘ సమావేశంలో [illegible] విధంగా అన్నారు

"[illegible] రోజుల్లో పట్ట భద్రులు పట్టణ సర్వేకమిషన్ ఇచ్చే ప్యాస్ట్రల్ ఒక ప్రశ్నకి కూడా సరిగా సమాధానం చెప్పలేరు. ఆఫీసులో కాగ్జిక్లర్కులు [illegible] 'డ్రాఫ్ట్' కూడా తయారు చేయలేరు. చివరకి ప్రేమలేఖ వ్రాయటం కూడా చేతకాదు. (సభలో ఎగతాళి నవ్వు).

### మనిషితో ఉపగ్రహం

#### వచ్చే నెలలో రష్యన్లు ప్రయోగించ వచ్చునట

కైరో, (కహాడ్) ఆగస్టు 23

ప్రథమ సోవియట్ స్పుత్నిక్ పంపినతరువాత అమెరికాలో వ్యయప్రయాసతో కూడుకున్న సమయంలో రష్యన్ శాస్త్రజ్ఞులు మనిషితో సహా ఒక ఉపగ్రహాన్ని భూమి చుట్టూరా ప్రదక్షిణం చేయించ వచ్చునని ఈజిప్టు కాస్మైక శాలలో అంకరడ చంద్రానికి సంబంధించిన ప్రధాన అధికారి డాక్టర్ హ్యాంబ్లెటన్ సాక్ ఫోల్గ్ నేడు ఇక్కడ అన్నారు.

కృశ్చేవ్ పర్యటన సమయంలో రష్యన్లు దాన్ని పెద్ద ప్రచార సాధనంగా వినియోగించు కుంటారని ఆయన అన్నారు.

### సుప్రీం

మెగ్‌సేసెవార్డును స్వీకరించటానికి తాను మనీలా వెళ్లటం లేదని దలైలామా నేడు ఇక్కడ ప్రకటించారు.

### రాష్ట్రపతికి విడ్కోలు

#### వినయాశ్రమానికి ప్రయాణం

హైదరాబాద్, ఆగస్టు 23

రాజధానిలో పన్నెండు రోజుల విడిది అనంతరం రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ నేటి సాయంత్రం స్పెషల్ ట్రైయిన్‌లో నిడుబ్రోలు బైలుదేరి వెళ్ళారు. అక్కడి నుంచి ఆయన స్వామి సీతారామ్ వినయాశ్రమానికి వెడతారు.

సికిందరాబాద్ రైల్వే స్టేషన్ వద్ద గవర్నర్ శ్రీ సచార్, రాష్ట్ర మంత్రులు, చీఫ్ జస్టిస్ శ్రీ చంద్రారెడ్డి తదితర హైకోర్టు న్యాయ మూర్తులు, ఎగువ సభ అధ్యక్షుడు శ్రీ మాడపాటిహనుమంత రావు, తదితర అధికారులు అనధికారులు ఆయనకు విడ్కోలు ఇచ్చారు.

గవర్నర్ శ్రీ సచార్, రెవెన్యూ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగార్లు రాష్ట్రపతిని పూలమాలలతో సత్కరించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. పి. పాయ్ రాష్ట్రపతికి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన పర్యటనకు సంబంధించిన ఫొటోగ్రాఫ్ ఆల్బమ్‌ను సమర్పించారు.

రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు వినయాశ్రమం వరకు రాష్ట్రపతిని అనుసరించి వెళుతున్నారు.

రేపు ఉదయం నిడుబ్రోలు చేరుకోగానే రాష్ట్రపతి కారులో వినయాశ్రమానికి వెళతారు. వినయాశ్రమం అక్కడికి తొమ్మిది మైళ్ళ దూరంలో ఉన్నది. పగలంతా ఆయన స్వామి సీతారామ్‌గారితో గడుపుతారు. తర్వాత సాయంత్రం తిరిగి నిడుబ్రోలు వచ్చి స్పెషల్ ట్రైయిన్‌లో ఢిల్లీ బైలుదేరి వెడతారు. 28 వ తేదీ ఉదయానికి ఆయన ఢిల్లీ చేరుకుంటారు.

వీడ్కోలు సమయాన గవర్నర్ శ్రీ సచార్, శ్రీమతి లలితా సచార్ రాజభవన్‌లో రాష్ట్రపతి గౌరవార్థం విందు ఇచ్చారు.

### ఫజుల్ అలీ అంత్యక్రియలు

వారణాసి, ఆగస్టు 23

అస్సామ్ గవర్నర్ ఫజుల్ అలీ భౌతిక కాయం నేటి సాయంత్రం ఇక్కడ వివిధ రాజలాంఛనాలతో హరిశ్చంద్రఘాట్‌లో సమాధి చేయబడినది. వేలకొద్ది ప్రజలు అక్కడికి వచ్చి కడసారిగా ఆయనకు జోహార్లు సమర్పించారు.

### కొత్తగూడెంలో కుంభవృష్టి

#### ముద్దేరు వరదలు

కొత్తగూడెం, ఆగస్టు 23

గత మూడు నాలుగు రోజులుగా ఇక్కడ అధిక వర్షాలు కురిసిన కారణంగా ముద్దేరుకు వరదలు వచ్చాయి.

కొత్తగూడెంలో నిన్న, నేడు విద్యా సంస్థలన్నీ మూసివేసారు.

ముద్దేరుకు అవలి ఒడ్డున ఉన్న అధికారులు, సిబ్బంది రాకపోవటం వల్ల నిన్న సింగరేణి కార్యాలయంలో బహు కొద్దిమంది ఉద్యోగులే పని చేసారు.

ముద్దేరు వరదలలో పంపింగ్ యంత్రాలు మునిగిపోయిన ఫలితంగా కొత్తగూడెంలో మంచినీటి కొరత ఏర్పడినది.

యల్లందు, పాలొంచ, బూరుగుంపహాడ్, భద్రాచలం పట్టణాల నుంచి వచ్చిన తపాలా సంచులన్నీ మూడు రోజులపాటు ఇక్కడే పడి ఉన్నాయి.

గతమూడు రోజులుగా ఇక్కడ 7 అంగుళాల వర్షం కురిసినది.

### వంతెన మునిగి రాకపోకలు స్తంభించిన పరిస్థితి

కొత్తగూడెం, ఆగస్టు 23

గోదావరి ఉపనదుల్లో ఒకటైన ముద్దేరు ప్రవాహం ఉధృతంగా ఉన్నదనికి అడ్డంగా ఉన్న వంతెనపైనీళ్ళలో మునిగి పోయినఫలితంగా గత మూడు రోజుల నుంచి ఇరువైపులా రాకపోకలు నిలిచి పోయాయి. నదిని దాటటానికి ప్రయత్నించిన ఒక వ్యక్తి నేడు ప్రవాహ వేగంలో పడి కొట్టుకుపోయాడు. అతన్ని రక్షించటానికి జరిగిన ప్రయత్నాలన్నీ వ్యర్థమైనాయి. అతనికి శవం కూడా దొరకలేదు.

ఇక్కడికి సమీపంలో ఉన్న వ్యారా చెరువు కూడా పొంగి పొర్లుతున్నది.

### ఉస్మానియా యూనివర్సిటీ

#### స్థానిక సంఘాల నియోజక వర్గం నుంచి సెనేట్ స్థానానికి ఆరు నామినేషన్‌లు

హైదరాబాద్, ఆగస్టు 23

స్థానిక సంఘాల నియోజక వర్గం నుంచి ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్ స్థానానికి దాఖలు చేయబడిన నామినేషన్‌లలో హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీ జి. ఖాన్‌లోధీతో సహా ఆరు నామినేషన్‌లు అంగీకరించబడ్డాయి.

పట్టణ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జైస్వాల్, హైదరాబాద్ మేయర్ శ్రీ రోషన్ అలీఖాన్, సికింద్రాబాదు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ జి. రామ్‌లాల్, శాసన సభ్యులు శ్రీ టి. అంజయ్య, శ్రీ ఎర్రంనర్సా నారాయణ తదితర ప్రముఖులు నియోజక వర్గంలోని 600 మంది ఓటర్లను శ్రీ లోధీని గెలిపించ వలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ప్రకటన
ఎల్లోరా సిగరెట్ ఖాళీ పెట్టెలను ఒక ఎల్లోరా సిగరెట్‌తో ఎక్స్‌ఛేంజ్ చేసుకోండి.
ఖాళీ పెట్టెలను ఎక్స్‌ఛేంజ్ చేసుకోవడం మొదలైనవాటినిచేయకూడదని కొంత మంది వ్యక్తులు మార్కెట్‌లో తప్పుడు ప్రచారం చేస్తున్నట్లుమాకు తెలియ వచ్చింది. కంపెనీ, తన విక్రయోగదార్లు, రీటెయిలర్స్, డీలర్స్ అందరూదానినిమ్మవద్దని కోరుతూ, ఇకముందునుండా నాణ్యమైన తయారు సరుకు నందిస్తూ వారి సేవ చేయగలమని హామీ ఇస్తున్నది.
ఎల్లోరా సిగరెట్లనే కాల్చండి
ఎస్. ఆర్. అమ్మియాల్
రీజినల్ సేల్స్ ఆఫీసర్
ది హింద్ టొబాకో & సిగరెట్ కం.,

### కాశిమ్‌రజ్వీ ఉపయోగించిన పిస్తోళ్లు

మద్రాస్, ఆగస్టు 23

పోలీస్ శతవార్షికోత్సవాల సందర్భంగా నేటి సాయంత్రం ఇక్కడ పోలీస్ ఎగ్జిబిషన్‌లో విచిత్రమైన అనేక వస్తువులతోపాటు రజాకార్ నాయకుడు కాశిమ్‌రజ్వీ ఉపయోగించిన పిస్తోళ్లు కూడా ప్రదర్శించ బడ్డాయి.

ప్రదర్శించ బడిన ఇతర వస్తువుల్లో పూర్వం ఆంధ్ర దేశంలోను, తమిళనాడ్‌లోను యుద్ధ సమయాలలో ఉపయోగించ బడిన కత్తులు, కఠార్లు, ఇతర ఆయుధాలు అనేకం ఉన్నాయి.

### షెడ్యూల్డ్ కులాలకు రిజర్వేషన్ సౌకర్యం

#### వెనుకబడిన తరగతుల సమాఖ్య విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 23

లోక్ సభలోనూ, అసెంబ్లీలోనూ షెడ్యూల్డ్ తరగతులకు మరి రెండు దశాబ్దాల వరకు సీట్ల రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించాలని భారతీయ వెనుకబడిన తరగతుల సమాఖ్య తెలంగాణా శాఖ వర్కింగ్ కమిటీ విజ్ఞప్తి చేసినది.

వర్కింగ్ కమిటీ నిన్నటి దినం ఇక్కడ సమావేశమై ఒక తీర్మానంలో పై విధంగా విజ్ఞప్తి చేసినది. సాంఘిక, ఆర్థిక, విద్యా రంగాలలో వెనుకబడిన షెడ్యూల్డ్ తరగతుల వారు పది సంవత్సరాల వ్యవధిలో ఇతర కులాలతో సమాన స్థితికి రాగలరనే భావంతో రాజ్యాంగంలో పది సంవత్సరాల గడువు విధించటం జరిగినదనీ, అయితే అది సాధ్యం కానందువల్ల ఈ వ్యవధిని మరో 20 సంవత్సరాల వరకు పొడిగించాలనీ వర్కింగ్ కమిటీ తీర్మానంలో పేర్కొన్నది.

దేశంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషి పట్ల వర్కింగ్ కమిటీ హర్షం ప్రకటించినది. రిజర్వేషన్ సౌకర్యాన్ని మరో ఐదు సంవత్సరాలు మట్టుకే పొడిగించాలన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అభిప్రాయాన్ని వర్కింగ్ కమిటీ వ్యతిరేకించినది.

జిల్లా బోర్డులు, పురపాలక సంఘాలు, పంచాయతీ సంఘాలలో కూడా జనాభా ప్రాతిపదికగా షెడ్యూల్డ్ కులాలకు సీట్ల కేటాయింపు అవసరమని వర్కింగ్ కమిటీ అభిప్రాయపడినది.

జైపూర్, ఆగస్టు 22

అస్సాం గవర్నర్ శ్రీ ఫజుల్ అలీ మృతి పట్ల సంతాప సూచకంగా రాజస్థాన్ అసెంబ్లీ సమావేశం రేపటికి వాయిదా పడినది.

### లావోస్‌లో తీవ్ర పరిస్థితి

#### భద్రతా మండలి సహాయాన్ని అభ్యర్థించే సూచన

తైపే, (ఫార్మోజా), ఆగస్టు 23

తిరుగుబాటు దార్లను అణచి వేసే విషయంలో ఐక్య రాజ్య సమితి తగిన చర్యలు గైకొనటం జరగక పోయినట్టయితే లావోస్ ప్రభుత్వం భద్రతా మండలి సహాయాన్ని అభ్యర్థిస్తుందని లావోస్ మంత్రులలో ఒకరైన ఔడోమ్ సనానీ కోన్ అన్నట్టు నేడు ఇక్కడ వెల్లడించ బడినది.

(అయితే లావోస్‌లో ఏర్పడిన కల్లోలాన్ని శాంతియుతంగా పరిష్కరించటానికి సంబంధించి ఐక్యరాజ్య సమితి కార్యదర్శి హేమర్ షెల్డుతో నిన్నటి దినం ఒక రహస్య ఒప్పందం కుదుర్చుకున్న లావోస్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి నరోన్ సనానీ కోన్ ఒప్పందంలో భద్రతా మండలి జోక్యానికి సంబంధించి ఏమీ లేదని అన్నాడు.)

#### తిరుగుబాటుదార్ల దాడులు

వియన్‌టైనే (లావోస్), ఆగస్టు 23

లావోస్ కమ్యూనిస్టు తిరుగుబాటు దార్లు వియన్ టైనే రాష్ట్రంలోకి ప్రవేశించి రాజధానికి 50 మైళ్ల దూరంలో దాడులు సాగిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

వియన్ టైనే నగరానికి ఈశాన్యంగా 50 మైళ్ల దూరంలో సాంప్ వీంగ్ వద్ద ఉన్న కాపలా కేంద్రాలన్నిటినీ ప్రభుత్వ సేనలు ఖాళీ చేసి వెళ్ళి పోయినట్టు కూడా వార్తలు వ్యాపించాయి. అయితే రక్షణ మంత్రి వాటిని ఇంకా ధృవ పర్చలేదు.

లావోస్ సైనిక శాఖ గత లక్ష్మీవారం నాడు ఒక ప్రకటనలో తిరుగుబాటుదార్లు సాంప్ వీంగ్ ప్రాంతం వద్ద దాడులు సాగిస్తున్నట్టు వెల్లడించినది.

కమ్యూనిస్టు గెరిల్లాలు కడినా నది పొడుగునా ఎప్పుడు పడితే అప్పుడు నిత్యం సంచారం సాగిస్తున్నారట. కడినా నది వియన్ టైనే రాష్ట్రం నుంచి గెరిల్లాలకు ముఖ్య కేంద్రమైన సామ్‌నీవా వరకు ప్రవహిస్తున్నది. జూలై 17 నుంచి ఈ ప్రాంతంలో దాడులు మరీ ఎక్కువైనాయట.

ఉత్తర థాయ్‌లెండ్ నుంచి కమ్యూనిస్టు అనుకూలులైన వియత్‌నామ్ జాతీయులు కొద్దిరోజులుగా ఇక్కడ చాలా మంది కనిపిస్తున్నట్టు కూడా వార్తలు వ్యాపించాయి.

బొంబాయి, ఆగస్టు 23

నగరంలో రెండు రోజుల పర్యటనార్థమై వచ్చిన ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి శ్రీ ఆర్. జి. కేసే నేటి సమేరంగా నేడు ఇక్కడి నుంచి రోమ్ బైలుదేరి వెళ్ళారు.

### సమితి కార్యదర్శితో లావోస్ ప్రతినిధి చర్చలు

ఐక్యరాజ్యసమితి, (న్యూయార్క్) ఆగస్టు 22

లావోస్‌లో ప్రస్తుత క్లిష్ట పరిస్థితి శాంతియుత పరిష్కారానికిగాను సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హేమర్ షెల్డ్, లావోస్ ప్రత్యేక దూత శ్రీ ఎన్ గాన్ సానానికోనేల మధ్య ఒక ఒప్పందం కుదిరినది.

శ్రీ సానానికోనే నేడు మూడవ సారి సమావేశానంతం విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ, సమితి కార్యదర్శితో ఒప్పందం కుదిరినదనీ, అయితే కొన్ని రాజకీయ కారణాల వల్ల ఒప్పందం వివరాలను ఇప్పుడే బైట పెట్టలేదనీ అన్నారు.

### బకాయిలన్నీ చెల్లిస్తేనేగాని తిరిగి మామ్లూ ఇవ్వబడదు

#### గీత పారిశ్రామికులకు శ్రీ సంజీవయ్య ఉద్బోధ

వరంగల్, ఆగస్టు 23

ప్రభుత్వానికి బకాయి ఉన్న డబ్బంతా చెల్లించనిదే తిరిగి మామ్లూను సాగనీటికి ఇవ్వమనీ, త్యాగాలు చేసి కష్టాలను అనుభవించిన తెలంగాణా గీత పారిశ్రామికులకు మార్గదర్శకులైన వరంగల్ గీత పారిశ్రామికులు ఆగస్టు 25 సాయంత్రానికల్లా బకాయి డబ్బులు చెల్లించి సహకార సంఘానికి మామ్లూ దక్కేటట్టు దాను కోవాలనీ రాష్ట్ర మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు నేటి సాయంత్రం ఇక్కడ గీత పారిశ్రామిక సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అన్నారు.

సహకార సంఘ అధ్యక్షులు శ్రీ ఆరెళ్ళబుచ్చయ్య ప్రసంగిస్తూ రెండు సంవత్సరాల క్రితం వరంగల్ గీత పారిశ్రామికులు గావించిన త్యాగాల ఫలితం [illegible] కీర్తిశేషులైన శ్రీ కాళోజీ వెంకట్రావుగారు [illegible] సహకార సంఘాలను స్థాపించాలనీ, [illegible] తెలంగాణాలో నేడు 300 [illegible] సంఘాలను స్థాపించటానికి [illegible] అయిందనీ అన్నారు. సాయి టీడబ్బు [illegible] అపహరించారని వ్యక్తి రేకులు చేస్తున్న ప్రచారానికి ప్రభుత్వం, కార్మికులు [illegible] ఇవ్వకూడదనీ, పబ్లిక్ ఎంక్వైరీ [illegible] యథార్థ విషయాలను తెలుసుకోవాలనీ కోరారు.

బకాయిలను వెంటనే చెల్లించి మామ్లూను వశపర్చుకోవాలనీ, అలా కాకపోతే తిరిగి ముస్తాబైన పద్ధతే మనకి గతి పొందుతుందని ఆయన అన్నారు.

శాసన సభ్యుడు శ్రీ వెంకట్రామ నర్సయ్య గారు కూడా మాట్లాడారు.

(మిగతా 4వ పేజీలో)

### భాక్రా ఆనకట్ట వద్ద ప్రమాదం

#### మొత్తం 10 మంది మృతి

సంగల్, ఆగస్టు 23

మొన్న శనివారం నాడు భాక్రా డామ్ వద్ద జరిగిన ప్రమాదంలో చనిపోయిన వారి సంఖ్య 10 దాకా పెరిగినది. పంపింగ్ సెక్షన్‌లోని 9 మంది ఇతర కార్మికులతో పాటు మరో కార్మికుడు కూడా చనిపోయాడు. అతని శవం మట్టుకు ఇంకా దొరకలేదు.

#### కేంద్ర మంత్రి రాక

కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ అహమ్మద్ చండీఘడ్ నుంచి నేటి ఉదయం ఇక్కడికి వచ్చి ప్రమాదం సంభవించిన స్థలాన్ని పరిశీలించారు. తర్వాత ఆయన భాక్రా ఇంజనీర్లతో ప్రమాదం సంభవించటానికి గల కారణాలు, జరిగిన నష్టాన్ని గూర్చి చర్చించారు.

ఢిల్లీ నుంచి కొందరు పార్లమెంట్ సభ్యులు కూడా నేటి ఉదయం భాక్రా డామ్‌ను చూడటానికి వచ్చారు.

### పార్లమెంట్‌లో ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 23

భాక్రా డామ్ వద్ద సంభవించిన ప్రమాదాన్ని గూర్చి కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ అహమ్మద్ పార్లమెంట్‌లో రేపు ఒక ప్రకటన చేస్తారని తెలుస్తున్నది.

### అడెనోవర్‌కు కృశ్చేవ్ లేఖ

బోన్, ఆగస్టు 23

పశ్చిమ జర్మనీ వైస్‌ఛాన్సెలర్ డాక్టర్ కోన్రాడ్ అడెనోవర్‌కు రష్యా ప్రధాని కృశ్చేవ్ నుంచి 19 పేజీలతో కూడిన ఒక లేఖ జేరినట్టు పశ్చిమ జర్మనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ అన్నాడు.

లేఖలోని విషయాలు మట్టుకు తనకేమీ తెలియవని అతడు అన్నాడు.

### నూతన గవర్నర్ అధికార స్వీకరణ

షిల్లాంగ్, ఆగస్టు 23

అస్సామ్ గవర్నర్‌గా పనిచేయటానికి నియమించ బడిన అస్సామ్ ప్రధాన న్యాయ మూర్తి శ్రీ చంద్రేశ్వర ప్రసాద్ నేటి సాయంత్రం రాజభవన్‌లో అధికారాలు స్వీకరించారు.

### ఆయుర్వేద విద్యార్థులకు శిక్షణావకాశాలు

హైదరాబాద్, ఆగస్టు 23

ఆయుర్వేద విద్యార్థులకు కూడా శిక్షణావకాశాలు కల్పించే నిమిత్తం సుల్తాన్ బజార్‌లోని ప్రభుత్వవాస్పటల్‌లో తగిన ఏర్పాట్లు గావించబడుతున్నట్టు తెలుస్తున్నది.

అహమ్మదాబాద్, ఆగస్టు 23

అస్సాం గవర్నర్ శ్రీ ఫజుల్ అలీ మృతి పట్ల బొంబాయి గవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ్ నేడు సంతాపం ప్రకటించారు.

# 1958 లో సాంస్కృతిక కార్యకలాపాలు

రచన
శ్రీ హుమాయూన్ కబీర్

సంస్కృతి కార్యకలాపాలు సువస్పష్టమైనవి, ఆ మాటకువస్తే దశాబ్దాలుగానీ విభజించడం అన్నది సాధ్యం కాదు. మానవాభ్యుదయంలో సంస్కృతి కక్షులు అతీంద్రియమైనట్టివి. వాటి పరిమితి స్పష్టమైనట్టి వాటి ప్రభావం, వ్యాప్తి ఆధారపడివుంటాయి. సంస్కృతి కార్యకలాపాలలో కొన్ని విషయాలలో అప్పుడప్పుడు గమనం మందంగా వుండవచ్చు, లేదా తీవ్రంగా వుండవచ్చు. కానైతే యీ ప్రవాహంలో గతానికి ఏమీ సంబంధం లేకుండా వుండడం అన్నది జరగదు. ఒకానొక సంస్కృతి హంశం బహు చురుకుగా వున్నదంటే, ప్రస్ఫుటంగా గోచరిస్తున్నదీ అంటే ఇది ఎంతో కాలం క్రితం ఆరంభమై వుండాలి. కాగా, ఇట్టి హంశం అంతకంతకూ గర్భితమైనట్లయితే, దీని ప్రభావం అమరమే అవుతుంది.

గత పన్నెండు నెలలుగా భారత దేశంలోనూ, దేశం బయటా జరిగిన సంస్కృతీ కార్యకలాపాల వ్యాప్తి ఈ పూర్వరంగం రీత్యా మనం విచారించాలి. దేశాంతరాలలో సంస్కృతీ కార్యకలాపాల విస్తృతి తగ్గించి దేశంలోపల సంస్కృతీ కార్యక్రమాలు సుస్థిరం చేయడం యీ కాలంలో విలక్షణంగా కనిపిస్తోంది. ప్రపంచంలో అన్ని భాగాలలోనూ భారతదేశం సంబంధాలు అంతకంతకూ ఎక్కువవుతున్నాయి. అందుచేత, ఇతర దేశాలతో సంస్కృతీ సంబంధాలు స్వతంత్ర భారత వర్షంలోపల ప్రతిబింబితం కావడం అన్నది అనివార్యమే అయింది. అసలు భారతదేశ చరిత్ర రీత్యా కూడా యీ పరిణామం తప్పనిసరి అయింది. శతాబ్దులుగా ఆసియాలో అనేక దేశాలతో మనకి సన్నిహిత సంబంధాలు వుండేవి. అంతేకాక యీ సంబంధాలు ఆసియా ఖండానికి వెలుపల కూడా సాగేవి. బ్రిటిషువారి హయాములోనే మన సంబంధాలు కేవలమూ పాశ్చాత్య ప్రపంచానికే పరిమితం కావడం సంభవించింది. స్వాతంత్ర్య సిద్ధితో ఇతర ప్రపంచ భాగాలతో మనకి వెనకవుండిన సంబంధాలు మళ్ళీ తలకెత్తాయి. ఈ పునరుజ్జీవన కార్యకలాపాలలో ప్రత్యేకంగా ప్రభుత్వం పూనుకోవడం, వివిధ అధికారేతర సంస్థలచొరవ చాలా ఉపయోగించాయి. ఈ కార్యక్రమాలు నిలుపుకుంటూనే గత పన్నెండు నెలలలోనూ దేశంలోపలి వివిధ ప్రాంతాల మధ్య సంస్కృతి సంబంధాల ఆదాన ప్రదానాలకి ప్రాధాన్యం వచ్చింది.

ఏదో స్వాచితంగా యీ దేశాన్ని చూడవచ్చిన వారైనా సరే, భారత సంస్కృతి జీవనంలోవున్న విభిన్నత్వాన్ని చూచి చకితులు కాకమానరు. వైసర్గిక వాతావరణ వైవిధ్యం, భాషలూ, మత సాంప్రదాయాదికవిభేదాలూ, సంస్కృతీ సౌభాగ్యం, కళా సాంప్రదాయాలూ యివన్నీ కలిసి యీ భారత దేశాన్ని ప్రపంచ సంస్కృతికి ఒక మంజూషకతయారు చేశాయి, ఇట్టి సౌభాగ్య సంపద వైవిధ్యపు శిష్టత, ఒకవైపు భారతీయ సంస్కృతికి శ్రేష్ఠత్వాన్ని చేకూర్చగా, మరొక పెడ యీ దేశపు వైశాల్యం వివిధ మండలాల్లోభిన్నత్వం, ఆర్థిక, రాజకీయ, పటిష్టీకరణానికి అసాధ్యం చేశాయి. వెనుక ఒక స్థూలమైన భావైక్యత వుంటూండేది. కాని రాజకీయంగా, ఆర్థికంగా, నిర్దిష్టమైన విధానమంటూ ఒకటి ఏర్పడలేదు. ఆధునికమైన రవాణాలూ, కమ్యూనికేషన్లూ లేనిదే ఆటువంటి విధానాన్ని స్థాపించడం బహుశా సాధ్యపడి వుండకపోవచ్చు.

## సంయుక్త ప్రజాస్వామ్య రాజ్యం

చరిత్రలో ఓ ప్రధానం భారత రిపబ్లిక్ ఏర్పడడం వల్ల మనకొక ఏకైక ప్రజాస్వామ్యరాజ్యం సిద్ధించింది. విభిన్నమైన స్థానిక సంస్కృతుల్ని స్థూలమైన ఒక భారతీయ ఐక్యతలో కలిపేటానికి, వీలుగా ఒక జాతీయత్వాన్ని సృష్టించడానికి తగినపరిస్థితు లేర్పడ్డాయి. దేశంలో వివిధ ప్రాంతాల మధ్యస్వేచ్ఛగా ఆదానప్రదాన పూర్వకమైన సంబంధాలు ఏర్పడే యిది సాధ్యం. ఈ సంవత్సరంలో అతి ముఖ్యమైన పరిణామాల్లో ఒకటి దేశంలోపలి భిన్న ప్రాంతాల మధ్య యిటువంటి ఆదాన ప్రదానాలు ఏర్పడడం. ఇందువల్ల భారత ప్రజానీకంలో సాంస్కృతికైక్యత, భావైక్యత ఏర్పరచడమేగాక, ఒక్కొక్క ప్రాంతానికి దేశపు యితర ప్రాంతాల సంస్కృతి విశేషాలు తెల్పి మెరుగులు దిద్దడానికి వీలు కలిగింది. ఈ సంవత్సరంలోనే చెప్పదగ్గ మరొక పరిణామం ఆధునిక భాషల్ని మరింత పటిష్టం చేయడం, విదేశ భాషలనుంచేగాక, దేశంలోని ప్రధాన భాషలనుంచి కొన్ని శ్రేష్ఠమైన రచనలను యితర భారతీయ భాషలలోకి అనువదించేందుకు సాహిత్య అకాడమీ కృషిచేస్తోంది. ఇంతేగాక ప్రతి ముఖ్యమైన దేశభాషలోనూ శాస్త్ర విజ్ఞానం, మానవుని యొక్క సంస్కృతీ విజయం, వీటికి సంబంధించిన ప్రధాన సత్యాలను ప్రకటించే యత్నం కూడా జరుగుతోంది. మూడో పంచవర్ష ప్రణాళిక ముగిసేలోగా యీ కార్యక్రమం సమాప్తమవుతుందనీ, ప్రతి భారతీయుడున్నూ తన మాతృభాషలోనే ప్రామాణికమైన గ్రంథాల ద్వారా ప్రపంచ ఆధునిక విజ్ఞానానికి సంబంధించిన ప్రధాన ముఖ్య విషయాన్నీ తెలుసుకోగలడనే ఆశిస్తున్నాము.

## చిత్రపస్తు ప్రదర్శనశాలలు

మ్యూజియంల అభివృద్ధికి చాలా జరిగింది. హైదరాబాద్‌లో వున్న సాలార్ జంగ్ మ్యూజియం దక్షిణ భారత దేశానికి జాతీయ మ్యూజియంగా అభివృద్ధిచేసే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం దానిని తమ వశం చేసుకున్నారు. ఇదేగాక, రాష్ట్ర ప్రభుత్వాలకూ, వివిధసంస్థలకీ వారిప్రభుత్వంవారి అధీనంలో వున్న మ్యూజియం అభివృద్ధికి గాను ఎంతో సహాయం చేశారు. మ్యూజియంల వార్షిక సమీక్ష మొదటి ప్రతి 1958 చివరకు ప్రకటించారు.

భారత జంతు శాస్త్ర సర్వే వారు నేకరించి స్మిరిటు ద్రావణంలో నిలవచేసి వుంచిన అమూల్యమైనవి వుంచడానికి భవనానికి శంకుస్థాపన ఫిబ్రవరి డిసెంబర్‌లో జరిగింది. ప్రాగైతిహాసానికి సంబంధించిన కొన్ని అమూల్య పరికరాలు జరిగాయి. జరిస్సాలో బౌద్ధ యుగపు నాటి చారిత్రక స్థలాలు కనుక్కున్నారు. సింధులోయ నాగరికత దేశంలో తూర్పుకి, దక్షిణానికి వ్యాపించి వున్నదని ఋజువైనది. లోథాల్ దగ్గర ఏర్పడే మ్యూజియం యీ సింధు నాగరికత ప్రదర్శించే మ్యూజియంలలో కల్లా భారతదేశానికి సంబంధించినంత వరకూ చాలా ముఖ్యమైనది కాబోతుంది. ప్రాచీన భారతవర్షానికి అస్సీరియా, ఈజిప్టు దేశాలకి, ఆనాటి సమకాలీన నాగరికతలకు వున్న సంబంధ బాంధవ్యాలు స్పష్టపరిచేందుకు పరిశోధన ప్రారంభమైంది. ఆప్త శాస్త్ర వ్యవహారాలలో శిక్షణకు ఒక స్కూలు ఆరంభించారు, ఆధునికావసరాలకు తగు రీతిగా పురావస్తుశాస్త్ర వ్యవహారాల చట్టం సవరించేందుకు కృషి చేశారు.

## టాగూరు జయంతి శత వార్షికోత్సవం

1961లో రవీంద్ర కవీంద్రుని శత వార్షికాన్ని జరుపడానికి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ అధ్యక్షులుగా కేంద్ర సంఘం ఏర్పడింది. రాష్ట్ర సంఘాలు ఏర్పడుతున్నాయి. సంగీత, నాటక లలిత, కళ, సాహిత్య అకాడమీలు మూడూ వున్న కేంద్ర కార్యాలయాన్ని రవీంద్ర భవనమని పిలువబోతున్నారు. ఈ సందర్భంలో రాష్ట్ర రాజధానులలో నాటక శాలలను స్థాపించడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సహాయం చేయబోతున్నారు. ఆధునిక యుగంలో భారత వర్షపు ప్రప్రథమ సంస్కృతీ దూత అయిన అమర కవి రవీంద్రనాథ టాగూరు యొక్క జన్మదినపు యీ శతవార్షికోత్సవం రీత్యా అనేక ప్రపంచ దేశాలతో సన్నిహిత సంస్కృతీ సంబంధాలు ఏర్పరచుకోవడం ముదావహం. అమెరికా, రష్యాలలో యీ ఉత్సవం తగు రీతిగా జరపడానికి కార్యక్రమాలు నాందీ ప్రస్తావన జరిగింది. టాగూరు కవీంద్రుని విద్య, ఆదర్శాలకు అనుగుణ్యంగా ఏర్పడ్డ ఒక విద్యా సంస్థ యొక్క రజతోత్సవాన్ని సింహళం యీ ఏడు జరుపుకుంది. 1961లో రవీంద్రనాథ టాగూరు గ్రంథాల ప్రచురణ, ప్రదర్శనలు ప్రతినిధివర్గాల పరస్పర ఆగమన నిష్క్రమనాలు జరిపేందుకు అనేక దేశాలు కృషి చేస్తాయి.

## విదేశాలతో సంస్కృతీ సంబంధాలు

బహుశా జరుగుతున్న యీ సంవత్సరంలో విదేశ సంస్కృతీ సంబంధాలలో చెప్పదగినది: "అయిదుచేల సంవత్సరాల భారతీయ కళ" అన్న ప్రదర్శనం. పశ్చిమ జర్మనీలో అనేక నుంది పండితులు, కళోపాసకుల పూనికవల్ల యిది సాధ్యపడింది. వారు కొందరు యీ దేశం వచ్చి అనేకమైన వస్తువులు సేకరించుకు వెళ్ళారు. పశ్చిమ జర్మనీలో వున్న విల్లాహ్యూగెల్ లో ఏర్పడ్డ యీ ప్రదర్శనలో హరప్పా, మొహెంజొదారో ముద్రలేమి, మౌర్య శిల్ప కళా ఖండాలేమి, మధ్యయుగపు కంచు విగ్రహాలేమి, ఆధునిక కాలపు చేతి పనుల వస్తువులేమి, మొత్తం వెయ్యివరకూ వున్నవి. ఈ ప్రదర్శనం క్రమేణా స్విట్జర్లాండు, ఫ్రాన్స్, ఆస్ట్రియా, చెకోస్లావాకియా, ఇటలీ, గ్రేటు బ్రిటన్, అమెరికాలకు వెడుతుంది.

భారతీయ పండితులూ, కళావేత్తలూ రష్యాకు, యూరప్ దేశాలకు వెళ్లి వచ్చారు. ఈలాగే పెద్ద బృందాలు, దేశాన్ని దక్షిణ, పశ్చిమ, తూర్పు, సంగీతులూ జపాను వెళ్ళారు. కాగా జపాను నుంచి కొందరు ప్రొఫెసర్లు, పురావస్తు శాస్త్రజ్ఞులూ యీ దేశం వచ్చారు. సోవియట్ రష్యానుంచి పిల్లల ఒక తోలుబొమ్మల ఆటగాళ్ల బృందం మన ప్రధాన నగరాలలో పలాది ప్రేక్షకబృందాల్ని ముగ్ధుల్ని చేశారు. సింధు శాస్త్రంలో వచ్చిన నాట్య, గేయనీ గాయనీ బృంద మొకటి మన నగరాలలో నేగాక, ఢిల్లీ సమీపంలో ఒక గ్రామంలో కూడా ప్రదర్శన ఇచ్చారు.

ప్రసంచంలోని వివిధ ప్రాంతాలలో వున్న గ్రంథాలయాలకూ, సంస్కృతి సంస్థలకూ బహుమానాలు పంపాము. ఇతరులు భాషలు నేర్చే విదేశీయులకు, విదేశ భాషలను అభ్యసించే భారతీయులకూ ఉపకార వేతనాలు యివ్వడమైంది. ముఖ్యంగా శాస్త్ర, సాంకేతిక విషయాలు నేర్చుకునేందుకు 20 విదేశ ప్రభుత్వాలనుంచీ, సంస్థలనుంచీ, ఉపకార వేతనాలు అందాయి. పోయిన గ్రాంథ్యేటు విద్య విషయంలో అతి ఎక్కువ స్కాలరు షిప్పులు పశ్చిమ జర్మనీ నుంచి అందవుండడం గమనార్హం.

శాస్త్ర, సాంకేతిక, సంస్కృతీ విషయాలు అభిమానంగా అభ్యసిస్తున్న 15 దేశాల వారికి భారత దేశం గూడా ఉపకార వేతనాలు యిచ్చింది. ఉపకార వేతనాల రీత్యా యిచ్చి పుచ్చుకోడాలు, యిచ్చిన వారికీ, పుచ్చుకొన్నవారికీ అభిచయ కడమే గాక, ఆయా దేశాల మధ్య దీర్ఘకాలంగా లాభించడానికి అవకాశాలను కల్పించాయి.

విదేశాలలో వున్న మన విద్యార్థులు పంపుతున్న వార్తలను బట్టయేమి మన దేశంలోవున్న విదేశ విద్యార్థులు చెబుతున్న దాన్నిబట్టయేమి యీ దేశాలలో వారికి లభించిన ఆతిథ్యం, ఆదరణ యీ పిరి పానుభూతికి దోహదం చేసి ప్రపంచ ప్రజల మధ్య సంస్కృతీ విషయాలలో సమాన సమన్వయ భావాన్ని నెలకొల్పాయి. ప్రపంచంలో శాంతి కార్యాలు వర్ధిల్లడానికేమ, మానవాభ్యుదయానికేమ, కాణాచిగా ఏర్పడ వలసిన ఏకైక ప్రపంచ సిద్ధి ప్రధాన కారణాలలో ఒకటి యీ యువజనానికి యీ ప్రాయంలో యీ ఉపకార వేతనాల రీత్యా జరుగుతున్న ఉపకారమేనని యీ విద్యార్థులలో అనేక మంది భావిస్తున్నారు. ఇందులో యెంతైనా నిజం ఉంది

## తృతీయ ప్రణాళికలో సాంఘిక సంక్షేమ పథకాలు

### సూరు కోట్లు కేటాయించే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 22

తృతీయ పంచవర్ష ప్రణాళికలో నిర్వహించదగు జాతీయ సాంఘిక సంక్షేమ ప్రణాళికను రూపొందించడానికై లోగడ ఒకపరిశీలక బృందం నియమించబడింది. ఈ పరిశీలన బృందం తుది నివేదిక 1959 అక్టోబరు మాసాంతం నాటికి ప్లానింగ్ కమిషన్ అందజేయ బడగలదని తెలుస్తున్నది. పరిశీలక బృందానికి కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ నాయకత్వం వహిస్తున్నారు. సాంఘిక సంక్షేమ కార్యకలాపాలలో ఆసక్తులైన ప్రముఖ అధికారులు, ప్లానింగ్ కమిషన్ ప్రతినిధులు, వివిధ మంత్రిత్వశాఖల ప్రతినిధులు యీ బృందంలో సభ్యులు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే సాంఘిక సంక్షేమ కార్యకలాపాలు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు, సాంఘిక సంక్షేమ సలహా మండలులు కొనసాగించే కార్యక్రమాలు జాతీయ సాంఘిక సంక్షేమ ప్రణాళికలో పొందుపరచబడగలవని తెలుస్తున్నది. ఈ సమగ్ర ప్రణాళిక క్రింద మొత్తం సుమారు రూ. 100 కోట్లు వ్యయం కాగలదని కూడా తెలుస్తున్నది. ఈ మొత్తంలో నూటికి 35 వంతులు ప్రభుత్వ సంస్థల ప్రణాళికల కోసమూ, 40 వంతులు కేంద్ర, రాష్ట్ర సాంఘిక సంక్షేమ మండలుల కార్యక్రమాల కోసమూ, 25 వంతులు స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే పథకాల కోసమూ వెచ్చించాలని సూచించబడింది.

పరిశీలక బృందం ప్రథమ సమావేశం న్యూఢిల్లీలో 1959 ఏప్రిల్ 8 న జరిగింది. మహిళల సంక్షేమం, శిశు సాంఘిక సంరక్షణ, వికలాంగులు, వృద్ధులు, ఆశ్రయుల సంరక్షణ, యువజన సంక్షేమం, మురికి గూడాల నిర్మూలనం, శిక్షణ, అంగబలం, సర్వే, పరిశోధన, పరిపాలన యీ వివిధవిషయాలను పరిశీలించడానికి పరిశీలక బృందం మొత్తం 7 ఉప సంఘాలను నియమించింది.

ఈ ఉప బృందాలు మే 18 నుంచి ఆడ్పాడదపా సమావేశం అవుతున్నాయి. పరిశీలక బృందం న్యూఢిల్లీలో మే 20న సమావేశమై యీ ఉప బృందాలు తయారు చేసిన నివేదికలను చర్చించింది. పని పీలు కోసం పరిశీలక బృందం ఉత్తర మండలాలుగా విభజించింది.

పరిశీలక బృందానికి రాష్ట్ర ప్రభుత్వాలనుండి, ఉద్యోగులనుండి, అనధికారులనుండి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులనుండి సర్వతో ముఖంగా సహకారం లభిస్తోంది. ప్రాంతీయ సమావేశాలకు ఆయా కార్యక్రమాలలో ప్రమేయం ఉన్న ప్రతినిధులందరూ హాజరైనారు.

ప్లానింగ్ కమిషన్‌కు నివేదించబడే జాతీయ సాంఘిక సంక్షేమ ప్రణాళిక యావద్దేశానికి సంబంధించినదై వుంటుంది. సాంఘిక సంక్షేమ రంగంలోని అన్ని కార్యక్రమాలు ఇందులో చేర్చబడతాయి.

మద్రాసు రైస్తలు దోతిల్లో చేపలు పడతారు గాని, బహుకొద్దిగా పడ్తాయి. భారత దేశపు తీరంలో పల్లెవారికి మరీ పడవలివ్వడం, చేపలెలా పట్టుకోవాలో, ఎలా నిలవ చేయాలో మేలిరకం పద్ధతులు నేర్పడంతో దొరికే చేపల మొత్తం ఎక్కువవుతోంది. నిజానికి, గత అయిదేళ్ళలోనూ ఆ మొత్తం ఎంతో ఎక్కువయింది. ఉదాహరణకు 1956 సంగతి చూడండి. అంతకుముందు సంవత్సరంలో కన్నా 1957 లో నూటికి 20 వంతులు ఎక్కువగా చేపలు పడ్డాయి.

# చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి సౌకర్యాలు

## వేలాది నిరుద్యోగులకు జీవనోపాధి

భారత దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి పరిశ్రమల నిమిత్తం గల అట్టి సంస్థలు యీనాడు దేశంలో 15 ఉన్నాయి.

కొన్ని నిర్దిష్ట ప్రాంతాల అవసరాలను తీర్చడానికీ, కొన్ని ప్రత్యేక పరిశ్రమలకు సహాయం చేయడానికీ, యీ సంస్థలు కేంద్ర పారిశ్రామిక విస్తరణ కేంద్రాలున్నాయి. అట్టి కేంద్రాలు 62లను నెలకొల్పతలపెట్టారు. ప్రస్తుతం 14 కేంద్రాలు పని ప్రారంభించాయి. మిగిలినవి ఈ యేడాదిలోగా పని ప్రారంభిస్తాయి.

ఉత్పత్తి పథకాలను రూపొందించడానికీ, యంత్రాలను ఎంచుకోడానికీ, మార్కెటింగు సమస్యలను పరిష్కరించడానికీ, వృత్తి మేస్త్రీలను సాంకేతిక కృషిలో శిక్షణ ఇవ్వడానికీ, మేనేజ్‌మెంట్ విషయాలలోనూ, మార్కెటింగులోనూ వ్యాపారస్తులకు శిక్షణ ఇవ్వడానికీ, యీ సంస్థలూ, విస్తరణ కేంద్రాలూ సహాయ పడుతున్నాయి.

చిన్న తరహా పారిశ్రామికుల కోసం రకరకాల సామగ్రి ఉత్పత్తికి సమూనా పథకాలను చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికమిషనర్ కార్యాలయం తయారు చేసిపంపుతున్నారు. గత మూడుసంవత్సరాలలో సుమారు 340కి కాల పథకాలు రూపొందించి పంపారు. వీటికి తోడు సాంకేతిక సమాచార పత్రాలు కూడా అందజేశారు.

ఈ సంస్థల సాంకేతిక సిబ్బంది చిన్న చిన్న పారిశ్రామిక యూనిట్లను వెన్నుప్రత్యక్ష సలహాలిస్తారు. విస్తరణ కేంద్రాలలో పోరపోయడానికీ, మలామాచేయడానికీ, సౌకర్యాలున్నాయి. ఆధునిక యంత్రాలు, పనిముట్లతో సంచారశకటాలు దేశ వ్యాప్తంగా పర్యటించి ప్రదర్శనలిస్తున్నాయి. ఈ సంస్థలలో రాష్ట్ర స్థాయి విస్తరణ శాఖ ఉద్యోగులు, జిల్లా పారిశ్రామిక ఉద్యోగులకు శిక్షణ ఇస్తున్నారు.

ఉత్పత్తి పథకాలు, శిక్షణ పథకాలు సర్వాన ఒక చిన్న యూనిట్ ఫ్యాక్టరీ పెట్టడం నిర్మించడం వల్ల వున్నదనుకోండి. ఇందులు పరిశ్రమల వాడలను దేశ వ్యాప్తంగా నెలకొల్పారు. బ్రిక్కిరిసి వున్న నగర ప్రాంతాలలో గల చిన్న పారిశ్రామిక యూనిట్లను గ్రామీణులకు మార్చి అక్కడ చౌక రేట్లకు ఫ్యాక్టరీ పెట్టడం, ఉమ్మడి సౌకర్యాలనూ కల్పిస్తున్నారు.

ఇప్పటి వరకూ 900 ఫ్యాక్టరీ యిడ్డుగల 36 పరిశ్రమల వాడల నిర్మాణం పూర్తి అయింది. మరో 24 వాడలలో పని జరుగుతోంది. మరో 87 వాడలలో స్థలాల నిర్మాణ కృషి ప్రారంభమౌతుంది. ఈ పరిశ్రమల వాడలకయ్యే మొత్తం వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పుగా యిస్తున్నారు.

అవసరమైన ధన సహాయం లభ్యం కావటం, సులభంగా పరిపాలి లభించడం వల్ల చిన్న తరహా పరిశ్రమలకు అవసరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం పట్టం ప్రివియాపరిశ్రమలకు ఆర్థిక సహాయం చేస్తున్నాయి. వీటికి తోడు ప్రభుత్వ ధన సహాయ కార్పొరేషన్లు ప్రమ నిధుల నుంచికూడా వాటికి అప్పులిస్తున్నాయి. స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా తమ అన్ని బ్రాంచీల ద్వారా సర్వహస్తవ్యయానికి గాను యీపరిశ్రమలకు అప్పులిస్తుంది.

జాతీయ చిన్న తరహా పరిశ్రమల సహాయక సంస్థ పెరుగుతున్న ప్రాంతాలలోనూ, ప్రతి రాష్ట్రంలోనూ ఒకటి పెట్టి

(మిగతా 4వ పేజీలో)

## రాజధానివార్తలు

సిటిజన్ కమిటీ సర్వసభ్య సమావేశం గత 21వ తేదీన జరిగింది. జంటనగరాలలో ఆహార ధాన్యాల ధరలు పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వం సత్వర చర్యలను గైకొనాలనీ, ప్రత్యేక ఆహార మండలం ఏర్పడే వరకు వేచి ఉండరాదనీ సమావేశం తీర్మానించింది.

* * *

ఆహార ధాన్యాల ధరలు పెరుగుదల పట్ల మూడు, నాల్గవ వార్డులలోని సుకాణాల, హోటళ్ళ యజమానుల ఆందోళన వ్యక్తం చేసారు. రూపాయి రెండున్నర శేర్ల బియ్యం లభించేటట్టు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు,

* * *

అస్సాం గవర్నర్ ఫజల్ అలీ మృతి పట్ల సంతాప సూచకంగా జంటనగరాలలోని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాలు సగం వరకు క్రిందికి దించబడ్డాయి.

* * *

హైదరాబాద్ క్లబ్ అధ్యక్షుడుగా శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్, కార్యదర్శిగా శ్రీ మురయ్య ఎన్నికైనారు.

ఆహార ధరల పెరుగుదల పట్ల, ప్రభుత్వ విధానం పట్ల నిరసనగా చార్మినార్, చౌక్, లాడ్ బజార్ సుకాణం యజమానులు ఆగస్టు 28 వ తేదీన నల్ల జెండాలను ఆవిష్కరించాలని నిశ్చయించారు.

* * *

ఆంధ్ర యువతీ మండలి నిర్మించిన మహిళల హాస్టలుకు శనివారం నాడు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభోత్సవం చేసారు. హాస్టల్ నిర్మాణానికి 50 వేల రూపాయలు ఖర్చయినవి. ఆంధ్ర యువతీ మండలి సేవలను రాష్ట్రపతి పలు విధాలా ప్రశంసించారు.

## విజయవాడలో ఉపాధ్యాయుని నిరాహార దీక్ష

విజయవాడ, ఆగస్టు 21

నూజివీడు తాలూకాకు చెందిన చోలసానిపల్లి గ్రామం మిషన్ స్కూల్ ఉపాధ్యాయుడు శ్రీ పెందుర్తి దేవమందిరం గత 82 రోజులుగా నిరాహార దీక్ష సాగిస్తున్నారు.

ఆయన పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉన్నదనీ, నెర్రురు వాంతి చేసుకొంటున్నాడనీ తెలుస్తున్నది.

ఆయన భార్య స్కూల్ చైర్మన్ హామీని పురస్కరించికొని గత 2వ తేదీన నిరాహార దీక్షను విరమించినది. అయితే స్కూల్ చైర్మన్ ముందుగా 12 వందలు ఇస్తానని చెప్పి మాట తప్పినట్టు తెలుస్తున్నది.

ఒకాయన క్రింద తనకు రావలసిన మొత్తం కోసం ఉపాధ్యాయుడు నిరాహార దీక్ష ప్రారంభించారు.

విజయవాడ పురపాలక సంఘం కౌన్సిలర్లు మిషన్ స్కూల్ అధికారులను హెచ్చరించటానికి విఫల ప్రయత్నాలు చేశారు.

విజయవాడలో మిషన్ కాంపౌండ్ వద్ద ఆయన నిరాహార దీక్ష సాగిస్తున్నారు.

ప్రభుత్వం లోగడ ఆయనపై దాఖలు చేసిన కేసును ఉపసంహరించుకొన్నది.

కలకత్తా, ఆగస్టు 22

ప్రభుత్వ పరంగా ఆహారధాన్యాల వ్యాపారం జరగాలని ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభ తీర్మానించినది. ధాన్యాలను నిల్వచేసి, బహిరంగ వ్యాపారం సాగించే వర్తకులను సమనిరసించినది.

# భాక్రా సంఘటనలో 9 మంది మరణం

## ఆనకట్టకు ప్రమాదం లేదని గవర్నర్ ప్రకటన

సిమ్లా, ఆగస్టు 22

భాక్రా సంగాల్ ఆనకట్టకు డేంజర్ హాయిస్ట్ ఛేంబర్ దెబ్బతిన్న ప్రమాదంలో ఒక ఓవర్సీర్ తోసహా తొమ్మిదిమంది నదిలో కొట్టుకొని పోయినట్టు ఇక్కడ అధికారులు గా తెలియచేస్తున్నారు.

పైవర్షపు నీరు నీరు గా రీలలోకి ప్రవేశించడం తర్వాత పైవర్షపు నీరు కనిపించడం తర్వాత పరిస్థితిని పెట్టిఉండటం వల్ల ఆనకట్టపై నుంచి నీరు పారుతున్నదని అధికారులు నివేదించారు. ప్రమాద పరిస్థితులలో ఎటువంటి పనులకు ఎంతోయే అవకాశం ఉందో తెలుసుకోడానికి అయన నియమించబడ్డారు.

ఛేంబర్ వద్ద చిక్కుకొని పోయిన సుమారు మూడు వందల మంది బ్రిటిష్ సహాయంతో సురక్షిత ప్రాంతానికి చేర్చారు.

170 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన ప్రాజెక్టు చరిత్రలో ఇంతటి దుర్ఘటన ఇదివరకెన్నడూ జరగలేదని అధికారి ప్రకటనలో పేర్కొనబడినది.

ఉన్నత ఇంజనీర్లు, అధికారులు రెండు గంటలసేపు చర్చించి విడుదల చేసిన ప్రకటనలో పై విషయం పేర్కొనబడి ఉన్నది.

పంజాబ్ ప్రభుత్వం పక్షాన పై ప్రకటన చేయబడినది. ప్రస్తుత సంఘటనవల్ల జరుగుతున్న తేడాకి నిర్మాణం పూర్తి కాకపోవడం ప్రకటనలో ప్రభుత్వం వివరించలేదు. హాయిస్ట్ ఛేంబర్ దెబ్బతిన్నంత మాత్రాన అసలు ఆనకట్టకు ఎట్టి నష్టం చాలా లేదని ప్రకటనలో వివరించారు.

హాయిస్ట్ ఛేంబర్ ఎందువల్ల దెబ్బతిన్నదీ ఇప్పుడే చెప్పలేమనీ, పవర్ హౌస్‌లో వరద నీరు తగ్గు ముఖం పట్టినదనీ అధికారులు తెలియ జేసారు

### గవర్నర్ ప్రకటన

భాక్రా ఆనకట్టను గూర్చి ప్రజలు ఏ భావాలు కానవసరం లేదని పంజాబ్ గవర్నర్ శ్రీ గాడ్గిల్ ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించి వచ్చిన తర్వాత తెలియ జేసారు.

ఆనకట్టకు ప్రమాదమేమి లేదని ఆయన ప్రకటించారు.

భాక్రా సంగాల్ అంతటా నేడు కుంభ వృష్టి కురిసినది.

గోవిందసాగర్ రిజర్వాయర్‌లోకి ఉధృతంగా నీరు వచ్చి చేరుతున్నది.

## ప్రపంచ బ్యాంకు అప్పులిచ్చే పద్ధతి

వాషింగ్టన్, ఆగస్టు 23

పారిశ్రామికంగా వెనుకబడి ఉన్న దేశాల ఆర్థికాభివృద్ధిలో 'పారిశ్రామికాభ్యుదయం ప్రధానమైనది గనుక ప్రపంచ బ్యాంకు సూటిగా పరిశ్రమలకు అప్పులు ఇవ్వక పోవటం ఆశ్చర్యం కల్గించవచ్చును,

వర్జీనియా యూనివర్సిటీ పత్రిక "వర్జీనియా క్వార్టర్లీ రివ్యూ" 1959 వేసంగి సంచికలో "నూతన పారిశ్రామిక విప్లవం" (ది న్యూ ఇండస్ట్రియల్ రివల్యూషన్) అనే వ్యాసంలో పారిశ్రామిక పథకాలకు ప్రపంచ బ్యాంకు అప్పులిచ్చే విధానాన్ని బ్యాంక్ ప్రెసిడెంట్ యూజీన్ ఆర్. బ్లాక్ అధికారపూర్వకంగా వివరించారు.

ప్రభుత్వం అవసరమైన పూచీ ఇచ్చినప్పటికీ అట్లా ఇవ్వటం అరుదుగా ఉంటుంది. కొన్ని పరిశ్రమలు పూర్వాన్నభవం లేకుండా ప్రారంభింప బడటం చేతనూ, అవి చిన్నచిన్న పెట్టుబడులతో స్థాపింప బడటంచేతనూ, ప్రపంచ బ్యాంకు ఇచ్చే ఋణాలలో చాలా భాగం మౌలిక పరిశ్రమలకే ఇవ్వవలసి వస్తుంది.

ఈ అవస్థలు బాగా అర్థం చేసుకొనే, 2 1/2 సంవత్సరాల క్రితం స్థాపించిన ఇంటర్నేషనల్ ఫైనాన్సు కార్పొరేషన్ ప్రతిపాదనలకు మద్దతు ఇచ్చాము. ఆ సంస్థ ప్రపంచ బ్యాంకుకు అనుబంధంగా పనిచేస్తున్నది. ముఖ్యంగా ప్రభుత్వ పూచీలేని పరిశ్రమలకు ఆర్థిక సహాయంచేస్తూ, ఉత్పాదక ప్రయివేటు పరిశ్రమలను అభివృద్ధి చేయటమే ఆ సంస్థ లక్ష్యం.

"మౌలిక పరిశ్రమలకే మేము ఎక్కువగా అప్పులు ఇస్తున్నాం. అభివృద్ధి ఋణాలలో మూడింట రెండు వంతుల కంటే అధికంగా విద్యుచ్ఛక్తి, రవాణా పరిశ్రమలకు ఇవ్వబడినవి. రహదారులు, రైల్వేలు, హార్బర్లు లాంటివి లేకుండా ఆధునిక పారిశ్రామిక వ్యవస్థ నిలబడజాలదు. ఇలాంటి రంగాలలో మా సహాయం అత్యవసరమని మేము గ్రహించాం.

"ప్రస్తుతం పని చేస్తున్న అనేక పరిశ్రమలు, కొత్తగా స్థాపింపబడే విద్యుచ్ఛక్తి యంత్రాలకుగానీ, లేదా రవాణా సౌకర్యాలకుగానీ మేము ఇచ్చిన ఋణాల వల్లనే, అభివృద్ధి చెందుతున్నవని మేము తెలుసుకొన్నాం. ఆ ఋణాలు లేకపోతే కొత్త పరిశ్రమలు స్థాపించటం చాలా కష్టసాధ్యమయేది, వాటిని గురించి అసలు ఆలోచించేవారు కూడా కారేమో.

"ప

## ఫ్రాన్సులో శ్రీ నాయుడమ్మ పర్యటన

మద్రాసు, ఆగస్టు 22

ఇండియా ఫ్రాన్సుల ఆర్థిక, సాంకేతిక సహకార పెరుగుదుకు క్రింద ఫ్రెంచి ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని కేంద్ర తోలు పరిశోధనా సంస్థ డైరెక్టర్, డా. వై. నాయుడమ్మ ఫ్రాన్సులో పర్యటనార్థం సెప్టెంబర్ 2న మద్రాసు నుంచి బయలు దేరుతారు. ఆయన ఫ్రాన్సులో సుమారు 7 వారాల పాటు పర్యటిస్తూ తోళ్ళను పదును చేసే కర్మాగారాలను, తోలు వ్యాపార పరిశ్రమలకు సంబంధించిన సంస్థలను వృత్తి సంఘాలను తోళ్ళను పదును చేసే పదార్థాలను, యీ పరిశ్రమకు సంబంధించిన యితర వస్తువులను తయారు చేసే పారిశ్రామికులను సందర్శిస్తారు. వారు అభివృద్ధిపరిచే విధానాలను, ప్రక్రియలను పరిశీలిస్తారు.

సెప్టెంబర్ 7 నుంచి 12 వరకు సుగ్యాంతోలు, చర్మమరమ్మతీ-జరిగే తోలు వ్యాపార సాంకేతిక శాస్త్రవేత్తల అంతర్జాతీయ సంఘం డైరెక్టర్ల సమావేశానికి గూడా డా. నాయుడమ్మ హాజరౌతారు. సుమారు అక్టోబర్ మాసాంతం నాటికి వారు ఇండియాకు తిరిగి వస్తారు.


### కాపలెను

బరువులను మోయడానికి, మొక్కలకు నీళ్లు పెట్టడానికి, మా ప్రాంగణంలో ఖాళీ ప్రదేశాన్ని ఊడ్వడానికి దిట్టమైన కూలీలు కావలెను. స్వయంగా, మధ్యాహ్నం 3-4 గంటల మధ్య కలవండి. సజా అండ్ కో, 171, ఛాపెల్ రోడ్, స్టాన్‌లే గరల్స్ స్కూలు ఎదుట, హైదరాబాద్.


## చేతి పరిశ్రమల మీద నాణ్యం తెలిపే చిహ్నం

### కేంద్ర బోర్డు సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 22

శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ అధ్యక్షత క్రింద అఖిల భారత చేతి పరిశ్రమల బోర్డు సమావేశమైంది. ఈ సమావేశంలో చేతి పరిశ్రమల్లో వస్తువులు అనేక రకాల్లో నాణ్యంగా తయారు కావాలంటే పథకాలు తయారు చేయాలనీ, అప్పుడు యిక మీ లోపాలు లేకుండా తయారౌతుందనీ నొక్కి చెప్పారు.

అంతేగాకుండా వీరు ఈ పరిశ్రమలకు కావలసిన ముడి సరుకు నిలువ సమస్యలను గూర్చి కూడా ఆలోచించారు.

ఈ సమస్యలను సరళంగా విడదీయాలంటే ప్రతి రాష్ట్రంలోనూ జాతీయ కనీస పనుల అభివృద్ధి కార్పొరేషన్ బ్రాంచీలు స్థాపించాలని సిఫార్సు చేయడానికి నిశ్చయించారు. ఈ బ్రాంచీలు కావలసిన ముడి సరుకును సేకరిస్తాయి. దీనివల్ల ఖరీదుతో విదేశ మారకద్రవ్యం లభిస్తోంది. ఆయా శాఖలు నడిపే ప్రభుత్వ విక్రయ శాఖల్ని కూడా ఇక మీదట యీ బ్రాంచీలే నిర్వహిస్తాయి.

---

కలకత్తా, ఆగస్టు 22

కలకత్తా నగరంలో నివశిస్తున్న పది వేల మంది సాన్ గెజిటెడ్ ఉద్యోగులు నేడు ముఖ్య మంత్రి ఇంటి ఎదుట ప్రదర్శనలు జరిపారు. సర్వీస్ స్థితిగతులను మెరుగు పరచాలని ప్రదర్శకులు కోరారు.


### పూవు మీ అదృష్టము చెప్పగలదు

నీ భవిష్యత్తులో "ఏమి జరగబోవునదిన్నీ, నీ సరియైన చర్యగురించిన్నీ" నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీ కిష్టమగు ఒకపువ్వు పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ, వివరములున్నూ, నీసరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గణించి, నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను నీ యొక్క అదృష్టము, లాభనష్టము, జీవితమార్గము ఏ వ్యవహారములో నీకు జయము కలుగును, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభం మొదలగువానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం) వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన భోగట్టా నీకు తృప్తిగా నుండని యెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీఅడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Shree Swami Satyanarain, Raj Jyotish (AJH) Jullundur (Pb)**

ఏజంట్లు: పటేల్ అండ్ కో, కింగ్స్‌వే, సికిందరాబాద్.




బొంబాయి రాష్ట్రంలో ఒక సమాజ వికాస బ్లాకులో గ్రామస్థులే ఏర్పాటు చేసుకున్న మెట్ట సేద్యపు బావి. పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులతో దీటు రాకున్న "ఉడతాభక్తి"గా ఇవి ఎంతో ఉపయోగం.

## ఆకాశవాణి

మంగళవారం, ఆగస్టు 25, 1959

### హైదరాబాద్ [ఎ]

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (స్టూ.8.) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడ వలె 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందుస్థానీ సంగీత పాఠం 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమము. పారిశ్రామిక వార్తలు, సినీసూ పాటలు (గ్రా.8.) 1-00 యశోదాబాయ్: భయాల్ 1-50 తెలుగులో వార్తలు 2-00 వయొలిన్, నిలయ విద్వాంసుడు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణసూచన, ప్రసార సమాప్తి. 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 కన్నడమున కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 మరాఠీలో కార్యక్రమము: సుగమ్ సంగీత్ (స్టూ. 8.) 7-30 సాహిత్యనందిని 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-50 ఆంధ్రామేఁహిందీ ప్రచార్ ప్రసంగము: వి. ఆంజనేయశర్మ 8-00 శ్రోతలు కోరిన పాటలు (గ్రా. 8.) 8-30 మారెళ్ళ కేశవరావు: వయొలిన్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 శ్రీకృష్ణ తులాభారం రంగస్థల నాటిక (విజయవాడ నుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ. (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 వయొలిన్: నిలవిద్వాంసుడు 2-20 కర్ణాటక సంగీత గోష్ఠి 2-50 వాతావరణసూచన, ప్రసార సమాప్తి. 3-45 హైదరాబాద్ ఎ వలె 4-15 ప్రసార సమాప్తి.

60.14 మీ. (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము: ఫిల్మ్ పాట (గ్రా.8.) 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 7-45 బాల చరితం సంస్కృత నాటిక (విజయవాడ నుండి రిలే) 8-30 హైదరాబాద్ ఎ వలె 9-15 శాస్త్రీయ సంగీతము (స్టూ.8.) 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

6-30 సుప్రభోదయం, ప్రసార విశేషాలు, వాద్య సంగీతము 6-40 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 దర్భముళ్ళ శేషగిరిరావు: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 పేరంటము- స్త్రీల కార్యక్రమము 1-30 దర్భముళ్ళ శేషగిరిరావు, వయొలిన్ 1-50 తెలుగులో వార్తలు 2-00 ప్రసార సమాప్తి. 3-30 శ్రోతలు కోరిన పాటలు 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే) 4-15 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం: ఫిల్మ్ పాట (గ్రా.8.) 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? ప్రాజెక్టు కథ 7-30 సాహిత్యనందిని (హైదరాబాద్ నుండి రిలే) 7-45 బాల చరితం 9-30 కల్పలత—శ్రోతలు కోరిన పాటలు (గ్రా. 8.) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 తిల్లానా: ఓలేటి వెంకటేశ్వర్లు 9-30 శ్రీకృష్ణ తులాభారము నాటికరచన: ఎమ్. వెంకట సుబ్బారావు, నిర్వహణ: బందా కనకలింగేశ్వరరావు 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## పుస్తక సమీక్ష

### "విశ్వ శాంతి"

పౌరాణిక నవల:

రచయిత: పురాణపండ. ప్రతులకు సి.యన్. ప్రకాశ దీక్షితులు: ఆలమూరు, తూ. గో. జిల్లా.

వెల: అమూల్యం.

తెలుగు సాహిత్యంలో పౌరాణిక ఘట్టాలను గూర్చి నవలలు వెలువడడం అరుదు. భారత, రామాయణాలు వచన ధోరణిలో గ్రంథాలుగా వెలువడడం ఈ నవలారూపానికి బృహత్కార్యంగా ఒక ప్రాలిపదిక. పౌరాణిక ఘట్టాలు, వర్ణనలతో, కల్పనతో, రసవంతంగా వెలువర్గగిన్నప్పుడు, సాంఘిక యితివృత్తాలతో కూడిన నవలల్లాగే పాఠకులకు ఘనో రంజకము కాగలదు.

ఈ దృష్ట్యా రచింపబడిన గ్రంథం విశ్వశాంతి, పదునైన శైలితో, సరళమైన భాషతో, నవల పరవళ్లు త్రొక్కింది. దక్ష ప్రజాపతి శివుని అవమానించడం, సతీదేవి మరణం, తిరిగి తారకాసుర వధకై శివపార్వతుల కళ్యాణం యీ నవలలోని యితివృత్తం. రచయిత రచనలో ప్రత్యేకత చూపారు. అందరూ చదవదగిన మంచిపుస్తకం యిది.

—— "పోతుకూచి"

### "కురుక్షేత్రం"

కవిత: రచన: శ్రీరామధారీ సింహ "దినకర్" అనువాదం: శ్రీ చావలి రామచంద్రరావు, విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ.

వెల రూ. 2-50.

హిందీ సాహిత్య ప్రపంచంలో కీర్తి ప్రతిష్ఠలు ఆర్జించిన ఈ కావ్యం తెలుగులోనికి అనువదించబడింది. అశోక చక్రవర్తి నిర్వేదం గుర్తుకు రాగా, కళింగయుద్ధ సన్నివేశంనుంచి రచయిత మేధస్సు కురుక్షేత్రం వరకు పయనించి, ఆ యుద్ధరంగ భీభత్సము వెనుక దాగొన్న విజయమూర్తుల ఖేదహృదయం ఊహాగానం చేసారు రచయిత. యుద్ధం నింద్యం, ఘోర కృత్యం, యిందుకు బాధ్యులెవరు? ఈ ఇతి వృత్తం యిందులో ప్రస్తావించబడింది, ధర్మరాజు, కురుక్షేత్ర సంగ్రామానంతరం, ఆ యుద్ధ రంగంలో పడి ఉన్న కళేబరాలు, రక్తనదులు ధర్మరాజు చూసి చలించి, విజయ లక్ష్మి ఫలిత మిదేనా యని ఆర్ద్రకరుణాంతరంగుడై ఖేదం, పశ్చాత్తాపం, మనస్సును వికలం చేయగా, అంపశయ్యపై పరుండి, అశువుల నిడిన భీష్ముని వద్దకు వెళ్ళి తన విచారము వెల్లడిస్తాడు. భీష్ముడు సత్యాన్ని అతనికి నివేదిస్తాడు.

చనిపోయిన దుర్యోధనుడే విజయుడై గగనంనుంచి ధర్మజునికి సవాలు చేశాడు.

"ప్రేమీలోకంలో మీరాలోకంలో
పరాజయం, పోనీజయమేలే
దక్కిందెవరికి? గెలిచిందెవరూ
పాపం! నీవేలే, నీవేలే జయఫలాలు!
-వ్యంగ్యం, పశ్చాత్తాపం, అంతర్దాహం!'
....ఇది అంతర్గత శూన్యమనోరవమా?
బహిర్గత శూన్యోద్భవ కలరవమా?
కలతపడతాడు ధర్మజుడు యీ విధంగా.

భీష్ముడు ధర్మజునికి ఉపదేశిస్తూ, 'కాలానుగుణ్యంగా మనిషి తన విద్యుక్త ధర్మం నిర్వహించడమే ధర్మం. యుద్ధంలో హింసన వ్యక్తి బాధ్యత కాదు. కాలప్రభావం' అంటాడు

'ఏనా ధర్మా ధర్మాలు హస్యం
ఈనాటికి గూఢం.
'ఇదుగో యిదిపాపం! యిది పుణ్యం!
అని గీతగీసి విభజించ్డామంటే
ఈ నాటికి చేతకాదు'.

ఘోరమైన హింసకాండతో కూడిన యుద్ధంకంటె, తపోశక్తితో దుర్యోధనుని సుయోధనునిగా చెయ్యగల్గినచో నా జీవిత ధన్యమయ్యేది అని ధర్మజుడు విలపిస్తాడు. భీష్ముని సమాధానం వాస్తవికతకు సన్నిహితంగా ఉంటుంది.

"తపంలో త్యాగంలో నిబిడమైన
నిరామయశక్తిని
వ్యక్తివరకు మన్నించును
తమోగశక్తికే జగాన
ఓడబోదు సముదాయం
తపస్సూ త్యాగం సైతం
సంస్కరించగలదు నరుని
ఐతే పతిత కమల చేష్టల కెల్లప్పుడు
తపోశక్తి ఒకటేకాదు మహాసాధి!"

ధర్మజ భీష్ముల సంవాదంలో నరుని శక్తి, యుద్ధం, వినాశం, ధర్మాధర్మవిచక్షణ; విజయం-వివేకం-వీరత్వం పరిస్థితులు, ఆధునికయుగ భావాలకు సమన్వయంగా రాజకీయ విజ్ఞానం, మొదలైన విషయాలు ఇందులో కూలంకషంగా చర్చించబడ్డాయి.

రచనశైలి పూర్తిగా స్వేచ్ఛాకవిత. అనువాదకులు దినకరుని కావ్యాన్ని పీలైనంత వరకు భావ స్ఫోరకంగా తెనిగించారు.

మానవుడు కర్మశీలుడు కావాలి. అప్పుడే వాని భవిష్యత్తు నిర్మించుకోగల్గుతాడు. మనకెందుకని ఉదాసీనంగా తప్పుకోవడం వాని ప్రగతికి నిరోధకం. ఈ భావాన్ని వ్యక్తపరుస్తూ

"ఇహమంటే గడగడ మను
మహామహులపై లేదీ మహాభారం
అహరహమూ శ్రమించి
మట్టినుండి మాణిక్యం వెలయించెడి
నరులే యీ భువికాధారం
దోసిలొగ్గి అదృష్టానికి
దాసో హమ్మన దెపుడూ ప్రకృతి
నరుని ప్రయత్నశ్రమలకు
శిరమువంచు నిరంతరం"

నేటి తెలుగు సాహిత్య క్షేత్రంలో కురుక్షేత్రం ఒక ప్రసిద్ధ కావ్యంగా పాఠకులను ఆకర్షించ గలదు.

— "పోతుకూచి"

---

### సంగారెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం

సంగారెడ్డి, ఆగస్టు 23

సంగారెడ్డిలోని ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘానికి ఇటీవల ప్రారంభోత్సవం జరిగింది.

ప్రత్యేక ఆహ్వానంపై పటంచెరువు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి సభలో ప్రసంగించారు.

విద్యా సంస్థ అభ్యున్నతి కోసం విద్యార్థులు పాటుబడాలనీ, క్రమశిక్షణను పెంపొందించుకోవాలనీ ఆయన ఉద్బోధించారు.

సంఘ వ్యతిరేక కార్యకలాపాలలో విద్యార్థులు ఎంత మాత్రం జోక్యం చేసుకోనరాదని ఆయన హితవుచెప్పారు

ప్రధానోపాధ్యాయుడు శ్రీ సత్యవ్రత శ్రీ రామచంద్రారెడ్డిని సభికులకు పరిచయం చేసారు.

విద్యార్థి సంఘం కార్యదర్శి వందన సమర్పణ చేసారు.

---

భువనేశ్వర్, ఆగస్టు 22

కాంగ్రెస్, గణతంత్ర పరిషత్ లెజిస్లేచర్ పార్టీల ఉమ్మడి సమావేశం నేడు జరిగినది. మిశ్రమ మంత్రివర్గం నియామకానికి సమావేశం అంగీకరించినది.

---

బరోడా, ఆగస్టు 22

ఆహార మండలం ఏర్పాటును రద్దు చేయాలని నినాదాలు చేస్తూ ఇక్కడ కొందరు ప్రదర్శకులు నినాదాలు చేసారు.

## సేద్యపు నీటి వినియోగం: క్రమేపీ పురోగతి

మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలలో కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టుల వల్ల ఏర్పడ్డ సేద్యపు నీటి సౌకర్యాన్ని దేశంలో వ్యవసాయానికి ఎంత వరకూ వినియోగించారన్న విషయమై రెండు సంవత్సరాలకు పైగా తర్జన భర్జనలు సాగాయి. సేద్యపు నీటి సౌకర్యం పూర్తిగా వినియోగించే విషయం అంచనా కట్టడంలో పెద్ద, మధ్యరకం ప్రాజెక్టులకయ్యే ఖర్చు లెక్కలోకి తీసుకోవాలి. అంతేగాక, ఏదైనా ఒక ఇరిగేషన్ ప్రాజెక్టు అమలు జరపడంవల్ల సేద్యపు నీటి ఇరవు పెచ్చుతున్నదని అన్న అంచనాలో అర్థం ఆ యా ప్రాజెక్టు పూర్తయితే ఎంత నేలకి నీరు అందగలదూ అని. ఈ ప్రాథమిక విషయాలుగాక ఆర్థిక, సాంఘిక ఇంజనీరింగ్ సూత్రాల రీత్యా కూడా సేద్యపు నీటి సౌకర్యాల వినియోగం ఎలా ఉందో తెల్సి వుంటుంది.

### పల్లపు సాగులో కొత్త పద్ధతులు

ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా లభించే సేద్యపు నీటిని ఉపయోగించాలంటే మాగాణి వ్యవసాయ దారులు అతి చురుకుగా పల్లపు సేద్యాన్ని సాగించగలగాలి. అంటే, కొత్త సేద్యపు పద్ధతిని తెలుసుకోడమే గాక వ్యవసాయ విషయంలో తెలివైన వాడు తన వైఖరిని మార్చుకోవాలి. మొదటిది, ఇరవరకుకన్నా వ్యవసాయంమీద ఎక్కువ పెట్టుబడి పెట్టాలి. మేలురకం విత్తనాలు, ఎరువులిల్లాంటి వన్నీ ఇతోధికంగా సంపాదించాలంటే డబ్బు కావాలి. కాగా, కేవలము సంపాదించడమే గాక కొంత ఆదా చేసిపెట్టుబడి పెట్టగలగాలన్న మాట. రెండోది, ఇరిగేషన్ వల్ల కలిగే లాభం సంగతి అతను పూర్తిగా గ్రహించ గలగాలి. మూడవది, ఇరిగేషన్ సౌకర్యం లేనప్పుడు ఇంత వరకున్నూ రైతు ఆ కాలంలో మరేదో వృత్తి ద్వారా పొట్ట పోసుకునే వాడు. ఇక ఇప్పుడో సంవత్సరం అంతా కూడా కష్టించాల్సి వుంటుంది. నాలుగోది, తుంగభద్రా ప్రాంతంలాంటి చోట్ల జనాభా తక్కువగా వున్న ప్రాంతాల్లో తగినంత మందిమనుష్యులు లేక ఇరిగేషన్ నీరు వల్ల కలగాల్సిన లాభం కలగక పోవడం.

ఇవి కూడా చాలా ముఖ్యం. ఇప్పటి భూకమతపు పద్ధతుల క్రింద కాలవలకీ, కయ్యలకీ, పడియలకీ కావలసిన భూమి వెంబడే ఉపయోగంలోకి లేవడం చాలాకాలం పడ్తుంది. మరొకటి-అరుదుగానే అనుకోండి— ఎవరైనా సరే తన పొలంలో గుండా పంట కాలువ పోగూడదని హఠాయించాడంటే సేద్యపు నీరు అందరికీ అందడం అంటూ జరగక పోవచ్చు. ఇంకో విషయం అసలు డాము చెఱువు తయారౌతున్నప్పుడే అందులోనుంచి పొలాలకి నీరు అందించే కాలువలు, కయ్యలూ సకాలంలో తయారు కావాలి. ఇంకో విషయం యీ కాలువలు అపీ ఎల్లా తయారవ్వాలంటే భూ స్థితిని బట్టి నీరు సులభంగా ప్రవహించ గలగాలి. దక్షిణ దేశంలో మెట్ట పల్లాలు హెచ్చు. అటువంటప్పుడు మోట పొలాల వంటి మెట్టసేద్యపు ఇరవులు కల్పించాలి. పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులేమి, మధ్య రకం నిర్మించిన శారదా కెనాల్ క్రింద ముందటి 10 సంవత్సరాలలోనూ అంచనా వేసిన మేరలో సగానికి మాత్రమే ఇరిగేషన్ నీరు అందింది. 20 సంవత్సరాల తర్వాత కూడా మెట్టూరు ప్రాజెక్టు క్రింద నీరు అందుతున్న భూమి నూరింట 70 వంతులు మించలేదు.

ఈ రీత్యా చూస్తే 1951—57 కాలంలో దేశం ఉపయోగిస్తున్న ఇరిగేషన్ కాలువల అంచనా తెక్క అనుకున్న దానిలో 64 శాతం ఉందంటే ఫలితం ప్రోత్సాహకరంగానే ఉందనుకోవచ్చు. కాని ఇలా అని కొన్ని ప్రాజెక్టులలో పరిస్థితి తృప్తి కరంగానే ఉందనడానికి వీల్లేదు. మరొక విషయం మొదటి ప్రణాళికా కాలంలో పెద్ద రకం, మధ్యరకం ప్రాజెక్టుల మీది ఖర్చు అంచనా రు. 340 కోట్లు మాత్రమే. ఇది అసలు వేసిన మొత్తం అంచనాలో సగం మాత్రం, అంతేగాక యీ ప్రాజెక్టుల కోసమని కేటాయించిన సొమ్ములో ఇది రు. 44 కోట్లు తక్కువ. ఖర్చులో యీ తగ్గుదలకొంతవరకూ సప్లయి కాగల ఇరిగేషన్ నీటి ప్రమాణాన్ని తగ్గించి నడపాలి.

పెద్ద ప్రాజెక్టుల్లో చాలా మటుకు ఇంత వరకూ పూర్తి కాలేదు. కాబట్టి యీ స్థితిలో అసలు ఏర్పడ్డ ఇరవులో ఐదింట నూరువంతులు ఉపయోగంలో ఉన్నాయంటే ఇది మహా బాగనే చెప్పుకోవాలి.

మొదటి ప్రణాళికకు ముందు దేశంలో ఉపయోగంలో వున్న ఇరిగేషన్ నీరు మొదటి 10 సంవత్సరాల ప్రాజెక్టు సమాప్తిలో వినియోగించిన దానికన్నా 50 శాతం ఎక్కువ. 1926 లో త్రవ్విన ప్రవర, కాలువల రీత్యా అసలు అనుకున్న 57 వేల ఎకరాలలోనూ మొదటి 10 సంవత్సరాలలోనూ సగం నేల మాత్రమే ఇరిగేషన్ కాలువ క్రిందకు వచ్చింది. అదే సమయంలో నిర్మించిన శారదా కెనాల్ క్రింద మొదటి 10 సంవత్సరాలలోనూ అంచనా వేసిన మేరలో సగానికి మాత్రమే ఇరిగేషన్ నీరు అందింది. 20 సంవత్సరాల తర్వాత కూడా మెట్టూరు ప్రాజెక్టు క్రింద నీరు అందుతున్న భూమి నూరింట 70 వంతులు మించలేదు.

ఈ రీత్యా చూస్తే 1951—57 కాలంలో దేశం ఉపయోగిస్తున్న ఇరిగేషన్ కాలువల అంచనా తెక్క అనుకున్న దానిలో 64 శాతం ఉందంటే ఫలితం ప్రోత్సాహకరంగానే ఉందనుకోవచ్చు. కాని ఇలా అని కొన్ని ప్రాజెక్టులలో పరిస్థితి తృప్తి కరంగానే ఉందనడానికి వీల్లేదు. మరొక విషయం మొదటి ప్రణాళికా కాలంలో పెద్ద రకం, మధ్యరకం ప్రాజెక్టుల మీది ఖర్చు అంచనా రు. 340 కోట్లు మాత్రమే. ఇది అసలు వేసిన మొత్తం అంచనాలో సగం మాత్రం, అంతేగాక యీ ప్రాజెక్టుల కోసమని కేటాయించిన సొమ్ములో ఇది రు. 44 కోట్లు తక్కువ. ఖర్చులో యీ తగ్గుదలకొంతవరకూ సప్లయి కాగల ఇరిగేషన్ నీటి ప్రమాణాన్ని తగ్గించి నడపాలి.

పెద్ద ప్రాజెక్టుల్లో చాలా మటుకు ఇంత వరకూ పూర్తి కాలేదు. కాబట్టి యీ స్థితిలో అసలు ఏర్పడ్డ ఇరవులో ఐదింట నూరువంతులు ఉపయోగంలో ఉన్నాయంటే ఇది మహా బాగనే చెప్పుకోవాలి.


మా 73 వ బ్రాంచ్
ఆదోని బ్రాంచ్
ఆంధ్ర ప్రదేశ్‌లో 6 వ శాఖ
సోమవారం, 1959, ఆగస్టు 24 న
ప్రారంభించబడును

కెనరా బ్యాంక్ లిమిటెడ్
వ్యవస్థాపన: 1906

-: ఎక్కువమంది ప్రజలకు ఎక్కువగా సేవ చేయడానికి :-



**కొద్ది సన్‌లైట్ చాలా బట్టలను ఉతికింది**

-అట్లు చేసినట్టిది దాని అధిక సురగ

సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను కాంతిగాను ఉతుకును

S/P.2-X32 TL

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి ఉత్పత్తి

# జిల్లాలలో వైభవోపేతంగా స్వాతంత్ర్య దినోత్సవాలు

## గాజులరేగ

గాజులరేగ హరిజన సంఘం వారు చాలా ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవం జరిపారు. హరిజనులతో పాటు గాజులరేగ బ్లాకుకు చెందిన అధికార్లు, అనధికార్లు మరియు గ్రామస్థులు చాలా మంది ఉత్సవంలో పాల్గొన్నారు.

ఉదయం 7 గంటలకు హరిజన సంఘ సభ్యులు, గ్రామ పిన్నలు, పెద్దలు, బడి పిల్లలు కలసి పెద్ద ఊరేగింపు జరిపారు. పిదప హరిజన వాడలో, విజయనగరం తహసిల్దారు గారు జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్కరించి చేశారు. అనంతరం, హరిజన వాడ యందలి ఇటీవల నూతనంగా నిర్మింపబడ్డ రామ మందిరం వద్ద, గ్రామ హరిజన సంఘం వారి ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవ సభ జరిగినది. సభలో శ్రీ ఎ. ఎ. ఆర్. మూర్తి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు.

సభకు శ్రీ సత్యనారాయణ (విజయనగరం తహసిల్దారు) అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బి. కమలా కర రావు, హరిజన సంఘానికి చెందిన చౌడవాడ రాముల అప్పలస్వామి (ఉపాధ్యక్షులు) బెల్లాన ఎర్రయ్య, బెల్లాన చిన్నారి, చౌడవాడ సూర్యనారాయణ గార్లుమున్న గుహరిజననాయకులుకూడా ఉపన్యసించారు. సభానంతరం హరిజన స్కూలు పిల్లలకు శ్రీ బెల్లాన అప్పల స్వామి (హరిజన సంఘ అధ్యక్షులు) గారిచే మిఠాయిలు పంచి పెట్టబడినవి.

## నడకుడ

నడకుడలో స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఉదయము 5 గంటలకు ప్రభాతభేరి జరిగింది. పంచాయతీ కార్యాలయము సమీపమున జెండా వందనము జరిగింది. గ్రామ యువకులు కబడ్డీ పోటీ జరిపించి, గెలుపొందిన వారికి శ్రీ టి. బ్రహ్మయ్య బహుమతులు పంచిపెట్టారు.

## హైదరుగూడ గ్రామం

13 వ స్వాతంత్ర్య దినోత్సవము హైదరుగూడ గ్రామములో ఉత్సాహపూరితముగాను, మహావైభవముగాను జరుపబడెను.

ఉదయం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్వర్యమున, విద్యా సమితి సభ్యుల సహకారంతో పాఠశాలనుండి గ్రామ ప్రధానవీధుల గుండా స్వాతంత్ర్య నినాదాలతో సుమారు 100 మంది బాల, బాలికలు కలసి ప్రభాత్ భేరి జరిపారు.

స్థానిక ఆటస్థలమున విద్యా కమిటీ కార్యదర్శి శ్రీ కె.సి. ఆరోగ్యముగారిచే పతాకారోహణము చేయబడెను. జండా వందనము పిమ్మట పాఠశాల బాల, బాలికలకు మిఠాయి పంచిపెట్టారు. శ్రీ కె. సి. ఆరోగ్యముగారి అధ్యక్షత క్రింద జరిగిన సభలలో, ఆటపోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు పంచి పెట్టారు.

## మర్రిగూడెం

మర్రిగూడెం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉదయం పాఠశాల బాలురచే ప్రభాత భేరీ జరుపబడినది. ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేసారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రభవనంపై డా॥ ఉమేశ రాంచందర్ గారు జాతీయ పతాకాన్ని ఎగురవేసారు.

## కరీంనగరం

స్వాతంత్ర్య దినోత్సవం రోజున కరీంనగరం చేనేత విద్యార్థి వసతి గృహములో జెండా వందనం జరిగింది. జిల్లా ఆఫీసర్లు, ప్రముఖులు, స్థానికులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసారు. చేనేత విద్యార్థి వసతి గృహ కమిటీ అధ్యక్షులు శ్రీ పి. శంకరయ్య, కార్యదర్శి శ్రీ బి. రాజయ్య వసతి గృహ ఉద్దేశములను వివరించారు.

## మెదక్ విద్యార్థులపై ఆఫీసర్ల గెలుపు

ఆగస్టు 15నాడు మెదకు విద్యార్థులు మెదకు ఆఫీసర్లతో క్రికెట్టు ఆడారు. అందులో ఆఫీసర్లు గెలిచారు. నిరంజన్ సింగ్ (విద్యార్థుల జట్టు కెప్టెన్) మంచి బౌలింగు చేసినందునను, ఆఫీసర్లలో శ్యాం రావు చురుకి ప్రశంసనీయంగా బాలింగు చేసినందువల్లను, ఆఫీసర్లలో వై. వి. నాయుడు బాగా పరుగులు చేసినందుకుగాను శ్రీ సర్దార్ ఖాన్ గారు వారికి బహుమతులిచ్చారు.

స్కోర్ వివరాలు: విద్యార్థుల జట్టు మొదటి ఇన్నింగ్స్ 38; రెండవ ఇన్నింగ్స్ 40; ఆఫీసర్ల జట్టు మొదటి ఇన్నింగ్స్ 108.

## మంచిర్యాల

మంచిర్యాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఆగస్టు 14వ తేదీ మధ్యాహ్నం 12 గంటలు నుండి కార్యక్రమములు ప్రారంభింపబడినవి. ఆటల పోటీలు సాయంత్రం 6 గంటల వరకు నిర్వహింపబడినవి. రాత్రి సాంస్కృతిక కార్యక్రమ. సంగీత పాఠశాల నాటక కళా సమితి బాలానంద సంఘముచే "కరుణామయి" అనునాటిక ప్రదర్శింపబడి రాత్రి 12 గంటలకు ముగింపబడినది.

ఆగస్టు 15నాడు ఉదయం జాతీయ పతాక వందన కార్యక్రమాలు గోసేవా మండలి నుండి ప్రారంభింపబడినవి. మలేరియా ఆఫీసు, ఫారెస్టు డివిజన్ ఆఫీసు, పోలీసు స్టేషన్, హైస్కూలు, స్టేట్ బ్యాంకు, గాంధీ పార్కు, గాంధీ చౌక్, సివిల్ హాస్పిటల్, మార్కెట్ ఆఫీసు, కాంగ్రెస్ ఆఫీసు, కమర్షియల్ టాక్సు ఆఫీసు, మునిసిపల్ ఆఫీసులందు జరిగినవి. శ్రీ కె. రాజమల్లు (ఎం.ఎల్.ఏ.)గారు స్వాతంత్ర్య దినోత్సవము గూర్చి ఉపన్యసించారు. ఆ తరువాత పేద వారికి శ్రీ జి. వి. పీతాంబర రావు (ఎం.ఎల్.ఏ.)గారిచే వస్త్ర దానం జరిగినది.

మధ్యాహ్నం ఒంటిగంట నుండి తిరిగి ఆటల పోటీల కార్యక్రమం ప్రారంభింపబడి సాయంత్రం 7 గంటలకు బహుమతుల ప్రదానం శ్రీ జి. వి. పీతాంబర రావు గారిచే చేయించబడెను. రాత్రి 9 గంటలకు నాటక కళా సమితి వారిచే "మాస్టర్ జీ" అను నాటకం ప్రదర్శింపబడి రాత్రి 12 గంటలకు స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం ముగించబడినది.

## సదాశివపేట

సదాశివపేట పురప్రజలు స్థానిక పెద్ద మఠంలో సమావేశమై స్వాతంత్ర్య దినోత్సవమును భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సకల లింగార్చనాభిషేకము జరిగింది. స్వామి విరూపాక్షానంద్ గారి అధ్యక్షతన సభా కార్యక్రమము ఉత్సవాలను జరిపారు.

## సికింద్రాబాద్

సికింద్రాబాద్ రవీంద్రనాథ్ గ్రంథాలయ తృతీయ వార్షికోత్సవము, స్వాతంత్ర్య దినోత్సవము డిప్యూటీ మేయర్ శ్రీ వేదప్రకాష్ దుసాజ్ గారి అధ్యక్షతన జరిగినవి. ఉదయం ఆంధ్ర ప్రదేశ్ శాసన సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు జండా వందనము జరిపారు. మాజీ మేయర్లు శ్రీ అన్నం విశ్వనాథరావు, శ్రీ రంగపాండు గార్లు ఉపన్యసించారు. సాయంత్రం వినోద కార్యక్రమములలో సీతాఫల్ మండీ వారిచే "హరిశ్చంద్ర" "గయోపాఖ్యానము" శ్రీ విశ్వేశ్వర నాట్యమండలి వారిచే పాండురంగంగారి రచన "పరివర్తన" నాటకాన్ని ప్రదర్శించారు.

## కొలనుపాక

కొలనుపాక గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం మహావైభవోపేతంగా జరుపబడినది. ఉదయం 5 గంటలకు స్కూలు విద్యార్థులచే ప్రభాత భేరీ, తరువాత 8 గంటలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు సుమారు 300 మంది జయజయ నినాదములతో ఊరేగింపు జరిగినది. పశువుల దవాఖానా, బాలికల పాఠశాల, గ్రామ పంచాయతీ కార్యాలయము, గ్రామ సంక్షేమ కేంద్రములయందు వరుసగా శ్రీ గులాం దస్తగీర్ ఖాన్, శ్రీ గంగరాజు హనుమంతరావు (విద్యా కమిటీ ప్రెసిడెంటు), శ్రీ కె. వీరారెడ్డి (పంచాయతీ కమిటీ ప్రెసిడెంటు) గారలచే పతాకారోహణ జరిగినది. తర్వాత బాలుర పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు. గ్రామస్థులకు తేనీటి విందు చేశారు.

మధ్యాహ్నం విద్యార్థుల ఆటలపోటీలు జరిగినవి. గ్రామస్థులు, ఉపాధ్యాయులుకలిసి 2గంటలసేపు గ్రామ బొడ్డురాయి వద్ద రోడ్డును బాగు చేయుటకై శ్రమదానం చేసిరి. సాయంత్రం స్కూలు ఆవరణలో శ్రీ జి. హనుమంతరావుగారి అధ్యక్షతనబహిరంగసభ జరిగినది. అందులో పలువురు ఉపన్యసించిరి. రాత్రి శ్రీ కె. వీరారెడ్డి అధ్యక్షతన వినోద కార్యక్రమములు జరిగినవి. ఆటల పోటీలలో గెల్చిన విద్యార్థులకు బహుమతులు పంచి పెట్టారు.

## నార్సింగి

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున నార్సింగిలో నాటిఉదయం మండల కాంగ్రెస్ ఆధ్వర్యమున గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదలగువారు బ్యాండుతో సహా ప్రభాత భేరీ జరిపారు.

గాంధీ భవనముపైన మండలాధ్యక్షులైన శ్రీ కె. నారాయణ గారు జాతీయ పతాకమును ఎగురవేసిరి. తదుపరి పాఠశాల, పంచాయతీ కార్యాలయముపై పతాకములు ఎగురవేయబడినవి.

## తంగేడుపల్లి

తంగేడుపల్లిలో స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా జరిగినది. గ్రామంలో కొత్తగా నిర్మించిన పాఠశాల ఆవరణలో ఆటలపోటీలు జరిగినవి. ప్రతిసంవత్సరము మాదిరిగానే ఈ సంవత్సరము జెండా వందనము మున్నగు కార్యక్రమాలు జరిగినవి. బాలురకుఫలములు, మిఠాయి పాలు పంచిపెట్టారు.

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad.



అస్సాం కొండలలో నివసించే గృహస్థాయులైన ఆదివాసులను స్థలాంతరం నాగాలని పిలవబడుతున్నారు. భారత దేశంలో నిర్లక్ష్యం చూపబడుతున్న వర్గమేదైనా వుంటే, బహుశా అదీ వారే అనుకోవచ్చు. తక్కిన దేశంలో అద్భుతమైన సంఘటనలు జరుగుతూవుంటే, యీ ఆదివాసులు తమ పాత పోకడల్లోనే వున్నారు. కాని, నేటి పరిస్థితి వేరు. అక్కడ రోడ్లు పడినాయి. సమాజాభివృద్ధి కృషి అంటే వారికి తెలియ జెప్పారు. కమ్యూనికేషన్లు వృద్ధి చేశారు. పాఠశాలలు స్థాపించారు ఆసుపత్రులు నిర్మించారు. ఈ కృషి ఫలితంగా తమకంటే తక్కువ అదృష్టవంతులైన తమజాతి వారికి సహాయపడే ఒక నవనాగజాతి యువజన వర్గం ఉద్భవించింది.

సంప్రదాయ సిద్ధంగావస్తూన్న చేమగ్గం బాగోగులను గురించి ఒక ఆదివాసి మహిళతో చర్చిస్తున్న ఒక నాగజాతి విద్యావతిని యీ చిత్రంలో చూడవచ్చు.

## చిన్న తరహా పరిశ్రమ

(2వ పేజీ తరువాయి)

జిల్లా లోనూ తమ అడ్డా—కొనుగోలు పథకం క్రింద చిన్న తరహా పరిశ్రమలకు యంత్రాలను సరఫరా చేయడానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నది. ప్రభుత్వ స్టోర్సు కొనుగోలు కార్యక్రమంలో అవి పాల్గొనేందుకు వీలుగా యీ సంస్థ చిన్న తరహా పరిశ్రమలకు మార్కెటింగు సహాయంకూడా చేస్తున్నది. తమ టోకు విక్రయ డిపోల ద్వారా వ్యాపారులకూ, వాడకందారులకూ, చిన్న తరహా పరిశ్రమల ద్వారా ఉత్పత్తి అయిన సరుకులను విక్రయించడానికి యీ సంస్థ తోడ్పడుతున్నది. విదేశ మార్కెట్లలో విక్రయించడానికి సంస్థ పలురకాల సరుకులను ఎంచుకున్నది.

విదేశ మారకపు పరిస్థితులకు లోబడి, ముడి సరుకులను, భాగీయంత్ర పరికరాలను దిగుమతి చేసుకోడానికి భారత ప్రభుత్వ చిన్న తరహా పరిశ్రమలకు విదేశ మారకాన్ని పొదుపుగా కేటాయిస్తున్నారు. దిగుమతి లైసెన్సులు పొందడానికి విధానం సులభతరం చేశారు.

చిన్న తరహాపరిశ్రామికులు, సాంకేతిక సిబ్బందీ కొత్త సాధనాలను తమ గొనడానికి ఆర్థిక సహాయం, పరిశోధనా సౌకర్యాలు కల్పించి సహాయపడడానికి ప్రత్యేక అభివృద్ధి సంస్థను కూడా నెలకొల్పారు.

## కమ్యూనిస్టు చైనాకు నేపాల్ ఆక్షేపణ

ఖాట్మాండు, ఆగస్టు 22

టిబెట్‌లో చైనీస్ కరెన్సీ మాత్రమే చలామణీ కాగలదని చైనా ఆదేశించినందుకు నేపాల్ ప్రభుత్వం ఆక్షేపించినట్టు నేడిక్కడ ప్రకటించారు.

నేపాలీస్ వర్తకులు తమవద్ద నున్న టిబెట్, ఇండియా కరెన్సీలను మార్చుకొనటానికి చైనీస్ అధికారులు తగిన వ్యవధి కూడా ఇవ్వలేదని ఇక్కడ అధికారులు వెల్లడించారు.

టిబెట్‌లోని నేపాలీస్ వర్తకులు వీసా విషయంలో ఎక్కువ సౌకర్యాల విషయాన్ని గూర్చి కూడా నేపాల్ ప్రభుత్వం చైనాకు తెలియజేసినది.

## కృశ్చేవ్ అమెరికా పర్యటన వివరాలు

వాషింగ్టన్, ఆగస్టు 22

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ వచ్చే సెప్టెంబర్ నెల 15వ తేదీన అమెరికా పర్యటన ప్రారంభిస్తారు.

ఆయన 15వ తేదీన వాషింగ్టన్ నుంచి పర్యటన ప్రారంభించి 27వ తేదీన తిరిగి అక్కడికి చేరుకొంటారు.

వాషింగ్టన్, న్యూయార్కు, లాస్ ఏంజిల్స్, సాన్ ఫ్రాన్సిస్కో, డెస్ మోయిన్యూ, అయోవా, పిట్స్‌బర్గ్ నగరాలను ఆయన సందర్శిస్తారు.

ఐక్యరాజ్య సమితిలోని అమెరికా ప్రతినిధి శ్రీ హెన్రీకాబట్ లాడ్జ్ శ్రీ కృశ్చేవ్ వెంట పర్యటనకు వెడతారు.

## దొంగసారా పేట

హైదరాబాద్, ఆగస్టు 23

సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. వి. దూబే నాయకత్వం క్రింద పోలీసులు నిన్నటి దినం ముషీరాబాద్‌లో సజన్ లాల్ అనే ఒక వ్యక్తి ఇంటిపై దాడిజరిపి 10గ్యాలన్ల దొంగసారా పట్టుకొన్నారు. సజన్ లాల్‌తోపాటు అతని భార్యనీ కూడా అరెస్టు చేసి తర్వాత బెయిల్ మీద విడిచి పెట్టారు.

# భారతీయ నౌకా సంస్థల పురోగమనం

## స్వాతంత్ర్య సంపాదనా నంతరం

భారత దేశంలో నౌకా సంస్థలు సర్వతోముఖంగా అభివృద్ధి పొందడానికి ప్రభుత్వం యెన్నో రకాల కృషి చేస్తున్నారు.

భారత దేశం, ప్రాచీన కాలంలో నౌకా నిర్మాణంలో గానీ, నౌకా వ్యాపారంలో గానీ యెంతో పేరు పొందింది. కాని దురదృష్ట వశాత్తు భారత దేశం పరిపాలన క్రిందికి రావడంతో యీ పరిశ్రమ క్షీణించి నశించిపోయింది. సుమారు 12 ఏండ్లకు పూర్వంకూడా నౌకా సంస్థలు లేవు కావు. కానీ ఇప్పుడు సంస్థలు స్థాపించడమే గాదు, దగ్గరి దేశాలలోనే గాక యెంతో దూరంగా ఉండే ఐరోపా, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియాలతో కూడా వాణిజ్యం సాగిస్తున్నారు.

## సూతన చైతన్యం

ప్రస్తుతం, దేశ పునరుద్ధరణ విషయంలో యీ నౌకల కుండే ప్రాధాన్యతను గుర్తించిన కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ "ఇండియా నౌకల భావి పురోగతికి పునాదుల్ని వేశాము" అన్నారు

1946 లో, 125,000 టన్నులుండిన నౌకా రవాణా సరుకు యిప్పుడు 570,000 టన్ను లయింది. అంటే కాగా స్వాతంత్ర్యానంతరం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం క్రింద గొప్ప అనుభవశాలురూ, నేర్పరులూ, అయిన యింజనీర్లూ, ఆఫీసర్లూ యీ నౌకా సంస్థల్లో నియమించ బడ్డారు.

నౌకా నిర్మాణం కూడా అతి చురుగ్గా సాగుతోంది. హిందూస్థాన్ నౌకా నిర్మాణ సంస్థలో 100,000 టన్నుల నౌకల్ని తయారు చేశారు.

ఈ నౌకల పురోగతి కోసం తీసుకున్న చర్యల్లో ముఖ్యమైనవి జాతీయ నౌకలకు భారతీయ కోస్తా వాణిజ్యంలో స్థానం ప్రత్యేకించడం, ప్రభుత్వ రంగంలో నౌకా కార్పొరేషన్ల వ్యవస్థీకరణ, నౌకా నిర్మాణ పరిశ్రమల వృద్ధి. వీట ఋణాల పర్వాట్లు, భారతీయ నౌకలపై అధికంగా సరుకుల్ని పంపడం.

## కోస్తా వాణిజ్యం

పూర్వం కోస్తా కంతటికీ, మూడింట ఒక భాగం మాత్రమే భారతీయ నౌకల్లో వాణిజ్యం జరిగేది. కాని యిప్పుడు యీ వాణిజ్యం కూడా మనదే. అయినా చాలా చిక్కులు యెదుర్కొనవలసి వస్తుంది. వీటిలో ముఖ్యమైనది డబ్బు చిక్కు. విదేశ మారక ద్రవ్యపు కొరతలేనూ.

## మొదటి ప్రణాళిక

మొదటి ప్రణాళికాలంలో నాటికి మొత్తం మీద 275,000 టన్నులు అదనంగా నౌకా రవాణా జరిగేటట్లు ప్రణాళిక రచయారు చేశారు. భారతీయ నౌకా సంస్థల అభివృద్ధి కోసం మొదట రూ. 19 కోట్లు కేటాయించారు. తర్వాత రూ. 23 కోట్లకు మరలా 26 కోట్లకు యీ కేటాయింపు పెంచారు. ఈ డబ్బు నౌకలు కొనడానికు వినియోగించారు. మిగిలిన రూ. 8 కోట్లు మాత్రం ద్వితీయ ప్రణాళికలో ఉపయోగించుకున్నారు.

## రెండవ ప్రణాళిక

రెండవ ప్రణాళిక చివరి కాలానికి మొత్తం 900,000 టన్నుల సరుకు నౌకల మీద రవాణా పెరుగుతుంది. ఈ ప్రణాళికలో కేటాయించిన రూ. 37 కోట్లు, మొదటి ప్రణాళికలోని రూ. 8 కోట్లు కలిపి రూ. 45 కోట్లు నౌకా నిర్మాణార్థం ఉపయోగిస్తున్నారు

ఇండియాలోనూ, విదేశాల్లోనూ మన ప్రత్యేక, ప్రభుత్వ నౌకా సంస్థ క్రింద 26 కొత్త నౌకలకూ, మూడు పాత నౌకలకు ఆర్డరు చేశారు. దీంతో కేటాయించిన మొత్తం సొమ్ములన్నీ ఖర్చయిపోయింది. ఇంకా రూ. 5.25 కోట్లు కేటాయించారు.

## స్వీయ ఆర్థిక సహాయం

డబ్బు చాలక పోవడం మూలంగా ఎదుర్కొన వలసిన సమస్య పరిష్కారార్థం నౌకా సంస్థల వారిని ఏ నౌకలో వచ్చే ఆ విదేశ మారక ద్రవ్యాన్ని ఆ సంస్థల వారినే ఉపయోగించుకొని కొత్త నౌకల్ని కొనుక్కోమన్నారు. అప్పుడే యీ పథకం క్రింద సుమారు 12 పాత నౌకలు లభించాయి.

1958-59 లో జపాను ప్రభుత్వం యిచ్చిన ఋణ సహాయం 18 బిలియన్ యన్నులలో, 5 బిలియన్‌లు నౌకల కొనుగోళ్లకు కేటాయించారు. ఈ ఋణం క్రింద అప్పుడే రెండు నౌకలు కావాలని జపానుకు తెలియ జేశారు.

ఋణ పథకాల క్రింద ప్రత్యేక కంపెనీలకు మొదటి ప్రణాళికలో రూ. 24 కోట్లు, రెండవ ప్రణాళికలో రూ. 14 కోట్లు, ఋణాలిచ్చారు. ప్రభుత్వం పెట్టుబడి పెట్టిన కంపెనీలకు కూడా ఋణాలిచ్చారు.

గత దశాబ్దంలో భారతీయ నౌకలు సాధించిన ఫలితాలు తృప్తికరంగానే వున్నవి. అనడానికి వేలు లేదు. కాని యింకా సాధించవలసింది యెంతో

## లావోస్‌లో విషమ పరిస్థితి

వియన్‌టైన్, ఆగస్టు 22

లావోస్‌లో మిలటరీ పరిస్థితి మరింత విషమించినట్టు పశ్చిమ రాయబార కార్యాలయాల ద్వారా తెలుస్తున్నది.

లావోస్ మంత్రి వర్గం, సైనిక నాయకులు అత్యవసర సమావేశాలు జరుపుతున్నారు.

కమ్యూనిస్టు తిరుగుబాటుదార్లకు ఉత్తర వియత్నాం సహాయం చేస్తున్నట్టు లావోస్ ప్రభుత్వం ఆరోపించినది.

---

న్యూఢిల్లీ, ఆగస్టు 22

జమ్ము, కాశ్మీర్ రాష్ట్రానికి సుప్రీం కోర్టు అజమాయిషీని విస్తరింప జేయాలని తాము కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నేడు ఇక్కడ ప్రకటించారు.

## సంజీవయ్య ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

మానుకోట తాలూకాకు చెందిన అచ్చాయపాలెం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాక్ ఆవిష్కరణ సందర్భంగా శ్రీ సంజీవయ్య గారు నేడు ఇక్కడికి వచ్చారు.

ఉదయం ఆవిష్కరించిన జరిగాయి. మరిపెడ గ్రామములో శ్రీ దామోదర్ రెడ్డిగారు పరిపక్వ విందుకుహాజరైనారు

—మా.వి.

---

పుంది. ఈ నాటికి కూడా భారతీయ విదేశ నౌకా వ్యాపారంలో 10 శాతం మాత్రమే మన నౌకల్లో జరుగుతోంది. భారతీయ నావికులందరూ శక్తి వంతులనీ, కార్యదీక్షా పరులనీ పేరుపొందారు. వీరిలో యీ సాంప్రదాయాలు ప్రాచీన కాలం నుండి కూడా వంశపారంపర్యంగా వృద్ధి పొందుతున్నాయి. అందుకే విదేశ నావికులను నేడు భారతీయ నావికుడు సవాలు చేయగలుగుతున్నాడు. భారతీయ నౌకా పరిశ్రమను తీర్చి నశించి పోయినాడు కూడా భారతీయుల రక్తంలో మాత్రం యీ సాంప్రదాయాలు నశించలేదు.

స్వాతంత్ర్యం లభించిన నాటి నుండి కూడా యీ శిక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. సుమారు 300 మంది నావిక సైనికులు—డర్ఫిన్‌లో శిక్షణ పొందిన వారు గాక-1948 లో స్థాపించిన నావిక ఇంజనీరింగ్ శిక్షణలో శిక్షణ పొందారు. 3500 మందికి ప్రత్యేకంగా ఉన్నత శిక్షణ నిచ్చారు. స్వాతంత్ర్యం తరువాత, కలకత్తా, విశాఖపట్టణం, నౌలాఖలలో మూడు సంస్థల్ని స్థాపించారు. వీటిల్లో వ్యాపార నావికులకు శిక్షణ నిస్తారు. అప్పుడే 10,000 బాలురు యీ శిక్షణ పొందారు.

# సంక్షిప్త వార్తలు

న్యూయార్కు, ఆగస్టు 21

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ వచ్చే సెప్టెంబర్ 18వ తేదీన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగిస్తారు.

* * *

కైరో, ఆగస్టు 22

బ్రిటన్‌లో రాయబార కార్యాలయం స్థాపనకు గాను ఐక్య అరబ్ రిపబ్లిక్ బ్రిటన్ అనుమతి కోసం విజ్ఞప్తి చేస్తుంది.

* * *

త్రివేంద్రం, ఆగస్టు 22

కేరళ ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ పట్టంథాను పిళ్ళై నేడు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చారు.

* * *

బొంబాయి, ఆగస్టు 22

గ్రేటర్ బొంబాయిలోని ప్రభుత్వ కార్యాలయాలన్నీ అస్సాం గవర్నర్ మృతి పట్ల సంతాప సూచకంగా మూసివేశారు.

* * *

జోహాట్, ఆగస్టు 22

గోర్హాట్ వరదలలో ఇటీవల మృత్యువాత పడినట్టు నేడిక్కడ అధికారికంగా తెలియ వచ్చినది.

* * *

కొలంబో, ఆగస్టు 22

కొలంబోలోని ఒక గోదాములో నేడు ఘోరమైన అగ్ని ప్రమాదం జరిగింది. మంటలను చల్లార్చటానికి 12 గంటలు పట్టింది. 600 టన్నుల నారచేసు అగ్ని దేవునికి ఆహుతైనది.

## కోర్టు నోటీసు

3వ అసిస్టెంట్ జడ్జి, సిటీ సివిల్ కోర్టు, హైదరాబాద్ లో,

ఓ. ఎస్. నెం. 365

కోనంపేట మల్లయ్య మరి ముగ్గురు: వాదులు

అదినారాయణ: ప్రతివాది.

అదినారాయణకు, (తండ్రి సరయ్య, రైతు, రాజకీయ గ్రామనివాసి, సోలకపల్లి, నర్సాపూర్ తాలూకా, మెదక్ జిల్లా.)

పై వాదులు నీమీద ఖర్చులతో సట్టు పరిహారం 2400 రూపాయలకు వేసిన దావా పైనపేర్కొన్న కోర్టులో 24-8-1959 ఉదయం 11 గంటలకు విచారణకుఉన్నది. నీవు హాజరు కాని యెడల చట్ట ప్రకారం నీ పరోక్షములో తీర్మానించబడును.

ఆదేశానుసారం
నారాయణరావు
వాదితరపు అడ్వకేట్
22-8-1959

8 వ సంయుక్త వారం!
ప్రభాత్ వారి
గాంధారి గర్వభంగం
సెలెక్ట్ బొలారం
లక్ష్మి వరంగల్
ఆటల సమయాలు: 6-30, 9-30
(Nima) — పూర్ణా రిలీజ్ —

దిగ్విజయమైన 2 వ వారం!
బసంత్ పిక్చర్స్ వారి
జింబో
(పూర్తి గేవాకలర్ తెలుగు చిత్రం)
చిత్ర, ఆజాద్, పెంపుడు కోతి పెద్రో
కమల్ టాకీస్-హైదరాబాద్
ఆటల సమయాలు: 6-00, 9-30
(Nima) —చిత్ర రిలీజ్—

నేడే చూడండి! నేడే చూడండి!!
చౌదరీ బ్రదర్స్ సమర్పించు
సోహనీ మహీవాల్
నటీనటులు: నిమ్మి, భారత్‌భూషణ్, కుమార్, అచలా సచ్‌దేవ్, లీలా కాశ్మీరీ, ముక్రీ, తున్‌తున్, ఓంప్రకాశ్.
దర్శకత్వం రాజానవాథే
సంగీతం నౌషాద్
పాటలు షకీల్ బదాయునీ
అశోక్ హైదరాబాద్
మనోహర్ సికింద్రాబాద్
ఆటల సమయాలు: 6-30, 9-30
(Trupix) — జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ —

8 వ సంయుక్త వారం!
బసంత్ పిక్చర్స్ వారి
వీర ఘటోత్కచ (తెలుగు)
(డ్యాన్సులు గేవాకలర్ లో)
సాగర్-హైదరాబాద్
ఆటల సమయాలు: 6-15, 9-30.
(Nima) — చిత్ర రిలీజ్ —

4 వ సంయుక్త వారం!

ప్యాలెస్ హైదరాబాద్
రాజేశ్వర్ సికింద్రాబాద్
రామా వరంగల్
ఆటల సమయాలు: 6-00, 9-30